www.prajanaava.in
Telugu Daily
# ప్రజానావ
ప్రతి అక్షరం జనం కోసం..
పేజీలు : 08 | వెల : 5.00
Published from: Karimnagar, Circulated to: Hyderabad, Karimnagar, Warangal, Khammam, Nalgonda, Mahabubnagar, Nizamabad
హైదరాబాద్ | సంపుటి :2 | సంచిక : 8 | శుక్రవారం | 21 జూన్ 2024



అదరగొట్టిన రోహిత్ సేన 8 లో..

# కేబినెట్ విస్తరణపై ఫోకస్



## కాంగ్రెస్ హైకమాండ్ గ్రీన్ సిగ్నల్

స్థానిక సంస్థల ఎన్నికల వేళ కేబినెట్ విస్తరణ దృష్టి సారించారు సీఎం రేవంత్‌రెడ్డి. ఈ వ్యవహారంపై ఇప్పటికే కాంగ్రెస్ హైకమాండ్‌తో మంతనాలు జరిపారు. దాదాపు గ్రీన్ సిగ్నల్ వచ్చినట్టు అంతర్గత సమాచారం. తెలంగాణలోని ముఖ్యనేతలు ఇప్పటికే కాంగ్రెస్ పెద్దలతో తమకున్న సంబంధాల ద్వారా లాబీయింగ్ మొదలుపెట్టారు. అంతా అనుకున్నట్లు జరిగితే జులై మొదటి వారంలో కేబినెట్ విస్తరణ ఉండవచ్చని అంటున్నారు. ప్రస్తుతం ముఖ్యమంత్రితో పాటు 12 మంది మంత్రివర్గంలో ఉన్నారు. మరో ఐదారుగురికి ఛాన్స్ ఉన్నా, ఈసారి ఐదుగురుకి చోటు కల్పించాలని భావిస్తున్నారట.

- హైదరాబాద్ బ్యూరో, ప్రజానావ

2 లో..



# సింగరేణిపై కాంగ్రెస్, బీజేపీ కుట్రలు

## వేలం పాటలను ఎందుకు అడ్డుకోరు?

## మండిపడ్డ మాజీ మంత్రి కేటీఆర్

**ఖైరతాబాద్, ప్రజానావ:** సింగరేణికి బొగ్గు గనులు కేటాయించకుండా.. ఉద్దేశ పూర్వకంగా కుట్ర జరుగుతోందని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ఆరోపించారు. గురువారం తెలంగాణ భవన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆనాడు 16 ఎంపీ సీట్లు ఇస్తే కేంద్రంలో నిర్ణయాత్మకంగా ఉంటామని కేసీఆర్ చెబితే.. వాటితో ఏం చేస్తారని సీఎం రేవంత్‌రెడ్డి ఎద్దేవా చేశారు. 16 ఎంపీ సీట్లు వచ్చిన టీడీపీ విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ కాకుండా ఆపగలిగింది. ప్రస్తుతం రాష్ట్రంలో బీజేపీ, కాంగ్రెస్‌కు చెరో 8 సీట్లు ఉన్నాయి. బొగ్గు గనుల వేలం పెట్టవద్దని గతంలో పీసీసీ అధ్యక్షుడిగా రేవంత్‌రెడ్డి.. ప్రధాని మోడీకి లేఖ రాశారు. ఒడిశాలో రెండు గనులను వేలం లేకుండా న్కెవేలీ లిగ్నెట్‌కు అప్పగించారు. అలాగే గుజరాత్‌లో రెండు ప్రభుత్వ రంగ సంస్థలకు 2015లో వేలం లేకుండానే నేరుగా నాలుగు గనులు కేటాయించారు. తమిళనాడులో కూడా బొగ్గు గనులను వేలం నుంచి మినహాయించాలని

మిగతా 2 లో



# నీట్ పేపర్ లీకేజీ బట్టబయలు

- మాకు ముందే అందిందన్న విద్యార్థి
- రూ.30 లక్షలకు కొనుగోలు చేసినట్లు సమాచారం
- పోలీసుల ముందు ఒప్పుకొని అరెస్టయిన విద్యార్థి
- మరోమారు సుప్రీంలో విచారణ.. అన్ని కేసులు సుప్రీంకు బదిలీ
- కేంద్రం, ఎన్‌టీఏకు నోటీసులు జారీ

2 లో..



# వందేభారత్ 'ఫుడ్' లో బొద్దింక

- ఎక్స్ లో పోస్టు చేసిన బాధితుడు
- ఈ ఘటనపై ఐఆర్‌సీటీసీ క్షమాపణలు

2 లో..

# సింగరేణిని కాపాడుకుంటాం



- అవసరమైతే ప్రధానిని కలుస్తాం
- వేలాది మంది కొంగుబంగారం సింగరేణి
- డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క

2 లో..

# వడదెబ్బతో ఉత్తరాది ఉక్కిరిబిక్కిరి

- పలు రాష్ట్రాల్లో తీవ్ర వడగాలులు, ఉష్ణోగ్రతలు
- దేశవ్యాప్తంగా 110 మంది మృతి
- 40 వేల హీట్ స్ట్రోక్ కేసులు నమోదు

2 లో..

# ఢిల్లీ మద్యం కేసులో ఊరట

2 లో..

కేజ్రీవాల్‌కు బెయిల్ మంజూరు





# త్వరలోనే ఉద్యోగాల నోటిఫికేషన్

2 లో..

# వచ్చే ఎన్నికల్లో 88 సీట్లే టార్గెట్

- పార్టీ కోసం ప్రాణాలర్పించిన కార్యకర్తలకు ఈ గెలుపు అంకితం
- కొత్తగా వచ్చే వారిని గౌరవిద్దాం
- కాంగ్రెస్ నమ్మించి మోసం చేసి అధికారంలోకి వచ్చింది
- కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్

2 లో..



# 6 రాష్ట్రాల్లో ఈవీఎంలపై ఫిర్యాదులు

- 8 స్థానాల్లో ఈవీఎంల తనిఖీలు
- విచారణకు ఆదేశించిన ఎన్నికల సంఘం

2 లో..



# మరోసారి ఈడీ సోదాలు కలకలం

పటాన్‌చెరు ఎమ్మెల్యే ఇంట్లో తనిఖీలు

2 లో..

# కేబినెట్ విస్తరణపై ఫోకస్

**• కాంగ్రెస్ హైకమాండ్ గ్రీన్ సిగ్నల్ • జులై మొదటివారంలో ఛాన్స్**

**హైదరాబాద్ బ్యూరో, ప్రజానావ:** సీఎం రేవంత్‌రెడ్డి కేబినెట్‌లో కొన్ని జిల్లాలకు ఎక్కువ ప్రాతినిధ్యం దక్కగా, కొన్ని జిల్లాలకు అసలు చోటు లేదు. ముఖ్యంగా ఉమ్మడి ఆదిలాబాద్, రంగారెడ్డి, హైదరాబాద్ జిల్లాలకు సంబంధించిన నేతలెవ్వరూ లేరు. ఈసారి ఆయా జిల్లాలకు ఛాన్స్ ఇవ్వాలన్నది అసలు పాయింట్. ఇప్పటికే బీఆర్ఎస్ నుంచి చాలామంది జాయిన్ అయ్యారు.. మరికొందరు రేపోమాపో కాంగ్రెస్‌లోకి రావాలని భావిస్తున్నారు. తమకు మంత్రివర్గంలో చోటు లేకపోయినా, మిగతా పదవులు ఇవ్వాలని కోరుతున్నట్లు పొలిటికల్ సర్కిల్స్ సమాచారం. లోక్‌సభ ఎన్నికల సందర్భంగా ముదిరాజ్‌లకు ప్రాతినిధ్యం కల్పిస్తామని హామీ ఇచ్చారు కాంగ్రెస్ పెద్దలు. వారిలో ముక్తల్ నుంచి శ్రీహరికి రావచ్చని అంటున్నారు. రాజగోపాల్ రెడ్డి, గడ్డం వివేక్, ప్రేమసాగర్, సుదర్శన్‌రెడ్డి, మైనార్టీల నుంచి ఒకరు పేర్లు పరిశీలనలో ఉన్నట్లు తెలుస్తోంది. ఒక స్థానాన్ని ఖాళీగా ఉంచి, స్థానిక సంస్థల ఎన్నికల తర్వాత దాన్ని భర్తీ చేయాలని భావిస్తున్నారట సీఎం రేవంత్‌రెడ్డి. కేబినెట్ విస్తరణ తర్వాత నాలుగైదు నెలల తర్వాత స్థానిక సంస్థల ఎన్నికలు జరగనున్నట్లు సమాచారం.

# సింగరేణిపై కాంగ్రెస్, బీజేపీ కుట్రలు

(మొదటిపేజీ తరువాయి)

ఆ రాష్ట్ర భాజపా అధ్యక్షుడు అన్నామలై కేంద్ర మంత్రిని కోరారు. విశాఖ స్టీల్ ప్లాంట్‌కు సొంత గనులు లేకపోవడం వల్లే నష్టాల్లోకి వెళ్లింది. ఛత్తీస్‌గఢ్‌లోని బైలదిల్ల అనే గనిని క్యాప్టివ్ మైన్ కింద కేటాయించాలని వైజాగ్ స్టీల్ ఎలాంట్ అడిగితే కేంద్రం ఇవ్వలేదు. ఆప్షన్‌లో అదానీకి అప్పగించింది. సొంతగని లేకపోవడంతో నష్టాల్లోకి వెళ్లిన విశాఖ ఉక్కును అమ్మాలని చూశారు. ఇప్పుడు సింగరేణి విషయంలో కూడా అదే విధమైన వ్యూహం అలవంబించబోతున్నారు. ఉద్దేశపూర్వకంగా జరుగుతున్న కుట్ర ఇది. 2021 డిసెంబరు 11 నాడు సింగరేణికి కోల్ బ్లాక్స్ కేటాయించాలని డిమాండ్ చేసిన రేవంత్‌రెడ్డి వైఖరి ఎందుకు మారింది? వేలంలో పాల్గొంటామని ఇప్పుడు చెబుతున్నారు. తెలంగాణలోని బొగ్గు గనులు వేలం వేయకుండా ఇప్పటి వరకు భారాస రక్షణ కవచంలా నిలిచిందని కేటీఆర్ అన్నారు. కాంగ్రెస్, బీజేపీ కలిసి సింగరేణిని ఖతం చేసే ప్రయత్నం చేస్తున్నారని కేటీఆర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. సీఎం రేవంత్ రెడ్డి బొగ్గు గనుల యాక్షన్‌ను ఎందుకు అడ్డుకోవడం లేదని ప్రశ్నించారు. 16ఎంపీల పవర్ ఏంటో ఏపీని చూస్తే తెలుస్తుందని ఉద్ఘాటించారు. రేవంత్ ఎందుకు ఆపడం లేదు. కేసుల భయమా? అని ఎద్దేవా చేశారు. అందుకే 16ఎంపీలు గెలిపించాలని ప్రజలను కోరామన్నారు. సింగరేణి మెడ విరీద కేంద్రం కత్తి పెడితే సీఎం రేవంత్ ఆ కత్తికి సాన పడుతున్నారని సెటైర్లు విసిరారు. సింగరేణికి ప్రమాదం వస్తే కాపాడేది బీఆర్ఎస్ మాత్రమేనని స్పష్టం చేశారు.

సింగరేణిని కార్పొరేట్ గద్దలకు అప్పగించడాన్ని వ్యతిరేకిస్తున్నామ న్నారు. తమ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఈ నిర్ణయాన్ని అడ్డుకుంటామన్నారు. వేలంలో పాల్గొ నే వారు ఆలోచించాలని కోరారు. ఈ నిర్ణయాన్ని కేంద్రం ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఒరిస్సా, గుజరాత్‌లో ప్రభు త్వ సంస్థలకు ఇచ్చి ఇక్కడ సింగరేణికి బొగ్గు బ్లాక్స్ ఎందుకు ఇవ్వరని ప్రశ్నించారు. సింగరే ణి వేలంలో ఎందుకు పాల్గొనాలని నిలదీశారు.

# 6 రాష్ట్రాల్లో ఈవీఎంలపై ఫిర్యాదులు

**• 8 స్థానాల్లో ఈవీఎంల తనిఖీలు**
**• విచారణకు ఆదేశించిన ఎన్నికల సంఘం**

**న్యూఢిల్లీ, జూన్ 20 :** లోక్‌సభ ఎన్నికల సందర్భంగా 6 రాష్ట్రాల్లోని 8 స్థానాల్లో ఈవీఎంలు చెడిపోయాయని ఫిర్యాదులు అందడంతో ఎన్నికల సంఘం విచారణకు ఆదేశించింది. హర్యానాలోని కర్నాల్, ఫరీదాబాద్ స్థానాల్లో ఓటింగ్ సందర్భంగా ఈవీఎంలు చెడిపోయాయని ఫిర్యాదులు అందాయి. కాగా తమిళనాడులోని వెల్లూరు, విరుదునగర్ స్థానాల్లో కూడా ఓటింగ్ సందర్భంగా ఫిర్యాదులు వచ్చాయి. ఛత్తీస్‌గఢ్, మహారాష్ట్ర, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లలో ఒక్కో సీటులో ఈవీఎం ట్యాంపరింగ్ జరిగిందనే ఆరోపణలు వచ్చాయి. మొత్తం 8 స్థానాల్లో బీజేపీ 3, కాంగ్రెస్ 2 స్థానాల్లో విజయం సాధించాయి. మిగిలిన 3 స్థానాల్లో ఇతర పార్టీల అభ్యర్థులు విజయం సాధించారు. హర్యానాలోని కర్నాల్ నుంచి గెలిచి మాజీ సీఎం, బీజేపీ నేత మనోహర్ లాల్ ఖట్టర్ పార్లమెంట్ చేరుకున్నారు. ఎన్డీయే ప్రభుత్వంలో కేంద్ర ఇంధన శాఖ మంత్రిగా పనిచేశారు. కాగా, ఫరీదాబాద్ నుంచి జరిగిన ఎన్నికల్లో కేంద్ర సహాయ మంత్రి కృష్ణపాల్ గుర్జార్ విజయం సాధించారు. కర్నాల్ నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ అభ్యర్థి దివ్యాంశు బుద్ధిరాజా ఈవీఎంలపై దర్యాప్తు చేయాలని కోరుతూ ఎన్నికల సంఘానికి లేఖ రాశారు. కాగా ఫరీదాబాద్ నుంచి కాంగ్రెస్ అభ్యర్థి మహేంద్ర ప్రతాప్ ఫిర్యాదు చేశారు. తమిళనాడులోని వెల్లూరు, విరుదునగర్ స్థానాల్లోని ఈవీఎంలను తనిఖీ చేయనున్నారు. వెల్లూరు నుంచి డీఎంకే అభ్యర్థి కతీర్ ఆనంద్ విజయం సాధించారు. ఈవీఎంలపై విచారణ జరిపించాలని బీజేపీ అభ్యర్థి ఏసీ షణ్ముగం డిమాండ్ చేశారు. విరుదునగర్ స్థానం నుంచి డీఎండీకే అభ్యర్థి విజయ్ ప్రభాకరన్ వీపై కాంగ్రెస్ అభ్యర్థి మాణికం ఠాగూర్ బీ విజయం సాధించారు. ఇక్కడి 14 పోలింగ్ కేంద్రాల్లో ఈవీఎంలను పరీక్షించనున్నారు. 2024 లోక్‌సభ ఎన్నికల్లో ఈవీఎంలు చెడిపోయాయని ఫిర్యాదు చేస్తూ 8 దరఖాస్తులు వచ్చాయని ఎన్నికల సంఘం తెలిపింది. వీటిలో ఈవీఎం మెమరీ, మైక్రో కంట్రోలర్‌ను తనిఖీ చేయాలని ఆయా పార్టీలకు చెందిన నాయకులు డిమాండ్ చేశారు. ఈ 8 స్థానాల్లోని 92 పోలింగ్ స్టేషన్లలో ఈవీఎంలను కమిషన్ తనిఖీ చేయనుంది.

# వందేభారత్ 'ఫుడ్' లో బొద్దింక


**• ఎక్స్ లో పోస్టు చేసిన బాధితుడు**
**• ఈ ఘటనపై ఐఆర్‌సీటీసీ క్షమాపణలు**



**ఆగ్రా :** రైళ్లలో అందించే ఫుడ్ క్వాలి టీపై ప్రయాణికుల నుంచి ఎప్పుడూ అభ్యం తరాలు వ్యక్తమవుతూనే ఉంటాయి. భోజనం బాగోలేదనో, ఏవైనా పురుగులు పడటం వంటి ఫిర్యాదులు అందుతూనే ఉంటాయి. ఎన్ని ఫిర్యాదులు అందినా మార్పు మాత్రం రావడం లేదు. మళ్లీ మళ్లీ ఇలాంటి ఘటనలే తరచూ పునరావృతం అవుతూ ఉన్నాయి. ఇక ఈ సంస్కృతి సాధారణ రైళ్లతోపాటు ప్రతిష్టాత్మకంగా అందుబాటులోకి తెచ్చిన వందేభారత్ ఎక్స్‌ప్రెస్ రైళ్లకూ పాకింది. కేంద్రం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఈ సెమీ హైస్పీడ్ వందేభారత్ ఎక్స్‌ప్రెస్ రైళ్లలో అందించే ఆహారంపై గత కొన్ని రోజులుగా ప్రయాణికులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్న విషయం తెలిసిందే. సాధారణ రైళ్లలో కంటే వందే భారత్‌లో ధర ఎక్కువగా ఉన్నప్పటికీ ఫుడ్ మాత్రం సరిగా ఉండటం లేదని.. పాచిపోయిన, పురుగులు పడిన ఆహారం వచ్చిందంటూ ప్రయాణికుల నుంచి ఇప్పటికే ఫిర్యాదులు అందాయి. తాజాగా ఓ జంటకు ఇలాంటి అనుభవమే ఎదురైంది. వందే భారత్‌లో అందించిన ఫుడ్‌లో చచ్చిన బొద్దింక దర్శనమిచ్చింది. భోపాల్ నుంచి ఆగ్రాకు వందేభారత్ రైలులో ప్రయాణించిన దంపతులకు ఈ అనుభవం ఎదురైంది. వారు ఆర్డర్ చేసిన ఫుడ్‌లో బొద్దింక కనిపించింది. దీంతో ఈ విషయాన్ని విదిత్ వర్ష్ణే అనే నెటిజన్ ఎక్స్ లో పోస్టు చేశారు. 'ఈనెల 18వ తేదీన మా ఆంటీ, అంకుల్ వందేభారత్ రైలులో భోపాల్ నుంచి ఆగ్రా వరకూ ప్రయాణించారు. ఆ సమయంలో ఐఆర్‌సీటీసీ పెట్టిన భోజనంలో బొద్దింక వచ్చింది' అని పోస్టు పెట్టారు. అంతేకాకుండా ఘటనపై కఠిన చర్యలు తీసుకోవాలని, మళ్లీ ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూసుకోండి అంటూ రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్‌కు ట్యాగ్ చేశారు. ప్రస్తుతం ఈ పోస్ట్ వైరల్ అవుతోంది. అయితే, ఈ ఘటనపై ఐఆర్‌సీటీసీ క్షమాపణలు చెప్పింది. సంబంధిత సర్వీస్ ప్రొవైడర్‌పై చర్యలు తీసుకున్నట్లు పేర్కొంది. 'మీకు కలిగిన అనుభవానికి క్షమాపణలు కోరుతున్నాము. ఈ విషయాన్ని తీవ్రంగా పరిగణించాం. సంబంధిత సర్వీస్ ప్రొవైడర్‌కు తగిన జరిమానా విధించాం' అని తెలిపింది.

# నీట్ పేపర్ లీకేజీ బట్టబయలు

**• మాకు ముందే అందిందన్న విద్యార్థి**
**• రూ.30 లక్షలకు కొనుగోలు చేసినట్లు సమాచారం**
**• పోలీసుల ముందు ఒప్పుకున్న అరెస్టయిన విద్యార్థి**
**• మరోమారు సుప్రీంలో విచారణ.. అన్ని కేసులు సుప్రీంకు బదిలీ**
**• కేంద్రం, ఎన్‌టీఏకు నోటీసులు జారీ**



**న్యూఢిల్లీ, జూన్ 20 :** దేశంలో వైద్యవిద్య కోర్సుల్లో ప్రవేశాలకు నిర్వహించిన 'నీట్ –యూజీ ప్రవేశపరీక్ష 2024 లో అక్రమాలు జరిగినట్లు వస్తోన్న ఆరోపణలు తీవ్ర దుమారం రేపుతున్నాయి. బిహార్‌లో ఈ పరీక్ష ప్రశ్నపత్రం లీకైనట్లు సమాచారం రాగా.. కేంద్రం, నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ దీన్ని తోసిపుచ్చింది. అయితే, పేపర్ లీక్ నిజమేనని తాజాగా బయటికొచ్చింది. ముందురోజు రాత్రే నీట్ ప్రశ్నపత్రం తమకు అందిందని బిహార్‌లో అరెస్టయిన కొందరు విద్యార్థులు పోలీసుల ఎదుట అంగీకరించారు. నీట్ ప్రశ్నపత్రం లీకేజీ ఆరోపణలపై దర్యాప్తునకు బిహార్ ప్రభుత్వం సిట్‌ను ఏర్పాటుచేసింది. ఇందులోభాగంగానే ఇప్పటివరకు 14 మందిని అరెస్టు చేశారు. వీరిలో బిహార్ ప్రభుత్వ విభాగంలో పనిచేసే ఓ జూనియర్ ఇంజినీర్‌తో పాటు ముగ్గురు నీట్ అభ్యర్థులు కూడా ఉన్నారు. వీరిలో ఓ అభ్యర్థి జూనియర్ ఇంజినీర్‌కు స్వయానా మేనల్లుడు కావడం గమనార్హం. రాజస్థాన్‌లోని కోటాలో నీట్‌కు ప్రిపేర్ అవుతున్న నాకు మామయ్య ఫోన్ చేశారు. పరీక్ష కోసం అన్ని ఏర్పాట్లు చేశానని, ఇంటికి రమ్మని పిలిచారు. నీట్ పరీక్ష మే 5 ఒక రోజు ముందు అంటే మే 4వ తేదీ రాత్రి నా స్నేహితులను తీసుకుని నేను మామయ్య వద్దకు వెళ్లాను. అక్కడ నాకు నీట్ ప్రశ్నపత్రం, ఆన్సర్ షీట్ ఇచ్చారు. రాత్రంతా వాటిని మేం బట్టీపట్టాం. మరుస టి రోజు పరీక్షా కేంద్రానికి వెళ్లిన తర్వాత ప్రశ్నపత్రాన్ని చూస్తే.. ముందు రోజు మామయ్య ఇచ్చిన పేపర్‌తో పూర్తి గా మ్యాచ్ అయ్యింది' అని ఆ నీట్ అభ్యర్థి పోలీసులకు వెల్లడించాడు. ఇదే విషయాన్ని లిఖిత పూర్వకంగా రాసిచ్చాడు. దీంతో నీట్ అక్రమాల వ్యవహారం మరింత తీవ్రమైంది. మరోవైపు, నీట్ పరీక్షలో అవకతవకలపై దాఖలైన పిటిషన్లపై సుప్రీంకోర్టు గురువారం మరోసారి విచారణ జరిపింది. ఈ వ్యవహారంపై పలు హైకోర్టుల్లో జరుగుతున్న విచారణలపై అత్యున్నత న్యాయస్థానం స్టే విధించింది. అన్ని పిటిషన్లను సుప్రీంకు బదిలీ చేయాలని జాతీయ టెస్టింగ్ ఏజెన్సీ కోరడంతో ధర్మాసనం ఈ ఉత్తర్వులిచ్చింది. ఇదే సమయంలో నీట్ యూజీ 2024 పరీక్ష రద్దు చేయాలంటూ దాఖలైన పిటిషన్‌పై సమాధా నం చెప్పాలని కేంద్రం, ఎన్‌టీఏకు నోటీసులు జారీ చేసింది. అయితే నీట్ కౌన్సెలింగ్ పక్రియను ఆపేది లేదని న్యాయస్థానం పునరుద్ఘాటించింది. నీట్ పరీక్షలో జరిగిన అవకతవకలపై నివేదిక ఇవ్వాలని బిహార్ ఆర్థిక నేరాల దర్యాప్తు విభాగాన్ని కేంద్ర ప్రభుత్వం ఆదేశించింది. ఆ రాష్ట్రంలో అక్రమాలు చోటుచేసుకున్నాయని వార్తలు వచ్చిన నేపథ్యంలో బుధవారం కేంద్రం ఈ ఆదేశాలిచ్చింది. ప్రశ్న పత్రం లీకేజీతో పాటు మరిన్ని అక్రమాలు జరిగాయనే ఆరోపణలొచ్చాయి.

# సింగరేణిని కాపాడుకుంటాం

**• అవసరమైతే ప్రధానిని కలుస్తాం**
**• వేలాదిమంది కొంగుబంగారం సింగరేణి**
**• డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క**



**ఖమ్మం, ప్రజానావ:** సింగరేణిని కాపాడుకునేందుకు ప్రధానిని కలుస్తామని తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. విపక్షనేతలను కలుపుకుని వెళ్లి కలసి పరిస్థితిని వవరిస్తామని అన్నారు. తెలంగాణ ప్రాంతానికి ఉన్న ఏకైక ప్రభుత్వ రంగ సంస్థ సింగరేణి.. ఈ సంస్థ తెలంగాణకు తలమానికమని తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. సింగరేణి బంద్ అయిపోతే ఆ ప్రాంతంలో ఉన్న వేలాది మంది ఉద్యోగాలు పోతాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సంస్థ కోసం దేశ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీనీ కలుస్తామని అన్నారు. రాష్ట్రంలో ఉన్న అన్ని రాజకీయ పార్టీల వారిని కలుపుకుని ప్రధానిని కలుస్తామని తెలిపారు. తెలంగాణ ఆస్తులను కాపాడాలని విజ్ఞప్తి చేస్తాం, రాష్ట్ర ప్రభుత్వ ప్రయోజనాల కోసం తాము ఈ పని చేస్తామని తెలిపారు. ఇవన్నీ రాష్ట్ర ప్రయోజనాల కోసం చేస్తున్నావేనని అన్నారు. తమకు మద్దతు తెలిపిన సీపీఐ, మిగతా రాజకీయ పార్టీలను కలుపుకుని మోదీ దగ్గరకు వెళ్తామని వివరించారు. ఖమ్మం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో గురువారం మల్లు భట్టి విక్రమార్క విరీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా భట్టి మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ప్రజల అవసరానికి సంబంధించి, రాష్ట్ర, దేశ ప్రజలకు తెలియాలని కేంద్ర ప్రభుత్వం దేశ ప్రజల అవసరాలు గురించి నిర్ణయాలు తీసుకోవాలని కోరారు. కొన్ని రోజులుగా రాష్ట్రంలో ఉన్న బొగ్గు గనులను కేంద్ర ప్రభుత్వం వేలంమొదలు పెడుతుందని చెప్పారు. హైదరాబాద్ నగరంలో వేలం జరగబోతుందని తెలిపారు. బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్లు రాష్ట్రాన్ని పాలించింది. తెలంగాణ రాష్ట్ర ప్రజల హక్కులకు విఘాతం కలిగించేలా కేంద్ర ప్రభుత్వం మాటలు ఉన్నాయి. దాదాపు నలభై రెండు వేల మంది ఉద్యోగస్తులు నేరుగా సింగరేణిలో పని చేస్తున్నారు, 26 వేల మంది ఔట్ సోర్సింగ్‌లో పని చేస్తున్నారు. ఇన్ని వేల మందికి ఉద్యోగాలు కల్పించే సంస్థ గురించి రాష్ట్ర ప్రజలకు తెలియాల్సి ఉంది. 40 బొగ్గు గనుల్లో బొగ్గు ఉత్పత్తి జరుగుతుంది. ఇప్పుడు ఉత్పత్తి అవుతున్న 70 వేల టన్నుల బొగ్గు ఉత్పత్తి 2026 కి పూర్తిగా పడిపోతుంది. బొగ్గు ఉత్పత్తి సామర్థ్యాన్ని 2031, 32 వరకు నిలబెట్టుకోవాలన్న సింగరేణి కొత్త బొగ్గు గనులను సంపాదించుకోవాలి. లేదా సింగరేణి అనేది చరిత్రలా నిలిచిపోతుంది. సింగరేణి ప్రభుత్వ రంగ సంస్థ కాబట్టి, నేరుగా జీ 2 జీ చేయాలి. కేంద్రంలో ఉన్న బీజేపీ 1957 చట్టం ప్రకారం సవరణ తీసుకుని వచ్చి దేశంలో ఉన్న బొగ్గు గనులు అన్నింటినీ ఆక్షన్ ద్వారా నిర్వహించే విధానాన్ని తీసుకొచ్చిందన్నారు. ఇకపోతే తెలంగాణ ప్రయోజనాల గురించి బీఆర్ఎస్ మాట్లాడటం సరికాదని మల్లు భట్టి విక్రమార్క అన్నారు. కేంద్ర ప్రభుత్వం పెట్టిన బిల్లుకు సంపూర్ణ మద్దతు ఇచ్చిన బీఆర్ఎస్ ఇప్పుడు మేము పదేళ్లు సింగరేణిని కాపాడమని మాట్లాడుతున్నారు. 2021 అక్టోబర్ 29వ తేదీన ఒక సమావేశం ఏర్పాటు చేశారు. నవంబర్ 5 న గత సీఎం కేసీఆర్ ఒక కోర్ కమిటీ నిర్వహించారు. కేసీఆర్ గోదావరి ప్రాంతాల గనులు తీసుకోకూడదని ఆదేశాలు జారీ చేశారు. రెండు కంపెనీలు బీఆర్ఎస్ పార్టీకి దగ్గరి వాళ్లవి కాబట్టి సింగరేణికి కాకుండా వాళ్లకు ఇచ్చేశారు. ఒరిస్సాలో బల్క్ ఈ బ్లాక్ అని ఉంది. దాని ఒక్కదానికి బిడ్ వేయాలని ప్రయత్నం చేశారు. ఇప్పుడు కూడా తెలంగాణ విరీద ప్రేమ ఉన్నట్లు బీజేపీ మంత్రులు మాట్లాడుతున్నారు. తెలంగాణలో తలమానికంగా ఉన్న ఈ శాఖ వీరీ దగ్గరకు వచ్చింది. సింగరేణి తరపున రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డిని కలుస్తాం. రాష్ట్రంలో నిజంగా సమయం తీసుకుని ప్రధానిని, కిషన్ రెడ్డిని అందరం కలిసి కలుద్దాం. రాష్ట్ర ప్రయోజనాల దృష్ట్యా 0.5 పర్సంట్ చూపించి కేంద్ర ప్రభుత్వాన్ని కోరతాం. ఆ రెండు బ్లాక్‌లు కూడ మేము అడుగుతాం ఆ రెండు సంస్థల సమయం కూడా మించి పోయింది కాబట్టి వాటిని ఇతర కంపెనీలకు ఆక్షన్ పెట్టకుండా అడుగుతాం. ఎవరో వ్యక్తి అంటున్నాడు బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు కలిసి పని చేస్తున్నాయని ఆరోపిస్తున్నారు. కేసీఆర్, కేటీఆర్ కానీ ఇంకా ఎవరైనా మాట్లాడటానికి, చర్చకు కాగితాలతో రావాలని మల్లు భట్టి విక్రమార్క తెలిపారు.

# మరోసారి ఈడీ సోదాల కలకలం

**పటాన్‌చెరు ఎమ్మెల్యే ఇంట్లో తనిఖీలు**

**హైదరాబాద్, ప్రజానావ:** తెలంగాణలో ఈడీ సోదాలు మరోసారి కలకలం రేపుతున్నాయి. ఎన్నికల ముందు వరకు ఐటీ, ఈడీ సోదాలతో తెలంగాణ రాజకీయం వేడెక్కిన విషయం తెలిసిందే. ఎన్నికలు పూర్తయిన తర్వాత కూడా ఈడీ సోదాలతో తెలంగాణ రాజకీయం ఆసక్తిరేపుతోంది. పటాన్‌చెరు బీఆర్ఎస్ ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ఇంట్లో ఈడీ అధికారులు సోదాలు నిర్వహించారు. గురువారం తెల్లవారు జామున ఈడీ అధికారులు బీఆర్ఎస్ ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ఇంట్లో సోదాలు చేపట్టారు. ఆయన సోదరుడు గూడెం మధుసూదన్ రెడ్డి ఇంట్లో కూడా ఏక కాలంలో తనిఖీలు చేపట్టారు. ఈడీ సోదాల విషయం నియోజకవర్గంలో చర్చనీయాంశంగా మారింది. గూడెం మహిపాల్ రెడ్డి సోదరులు ఇద్దరు మైనింగ్, రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్నారు. ఇటీవలి కాలంలో ఓ కేసులో మహిపాల్ రెడ్డి సోదరుడు గూడెం మధు అరెస్ట్ కాగా ప్రస్తుతం ఆయన బెయిల్‌పై విడుదలయ్యారు. హైదరాబాద్‌లోని నిజాంపేటలో ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి అల్లుడి ఇంట్లో కూడా అధికారులు సోదాలు చేస్తున్నారు. గతంలో లక్డారం గనుల వ్యవహారంలో వీరిపై పోలీసు స్టేషన్‌లో కేసు నమోదు అయ్యింది. ఈ కేసు ఆధారంగానే ఈడీ సోదాలు చేస్తున్నట్టు తెలుస్తోంది. సోదాల సమయంలో గూడెం మహిపాల్ రెడ్డి సోదరుల ఇళ్ల వద్ద కేంద్ర బలగాలతో బందోబస్తు ఏర్పాటుచేశారు. మరోవైపు మహిపాల్ రెడ్డి ఇంటికి బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు భారీగా తరలివస్తున్నారు. వారిని అదుపు చేసేందుకు కేంద్రబలగాలతో భద్రత ఏర్పాటుచేశారు. ఇదిలా ఉండగా మహిపాల్ రెడ్డి అల్లుడు తాజాగా రూ. 3కోట్ల ఖరీదైన విలాసవంతమైన కారు కొన్నట్లు సమాచారం.



# వడదెబ్బతో ఉత్తరాది ఉక్కిరిబిక్కిరి

**• పలు రాష్ట్రాల్లో తీవ్ర వడగాలులు, ఉష్ణోగ్రతలు**
**• దేశవ్యాప్తంగా 110 మంది మృతి**
**• 40 వేల హీట్ స్ట్రోక్ కేసులు నమోదు**

**న్యూఢిల్లీ, జూన్ 20 :** ఉత్తరాది రాష్ట్రాల్లో వడగాలులు, ఉష్ణోగ్రతలు ప్రజల్ని ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి. జూన్ మాసం చివరికి వచ్చినా కూడా ఢిల్లీ, రాజస్థాన్, ఉత్తర్ ప్రదేశ్, బీహార్ వంటి రాష్ట్రాల్లో వేడి తీవ్రత తగ్గలేదు. మార్చి నెల నుంచి ఇప్పటి వరకు దేశంలో 110 వడదెబ్బ మరణాలు నమోదైనట్లు కేంద్రం ఆరోగ్యమంత్రిత్వ శాఖ డేటా వెల్లడిరచింది. దీంతో పాటు వేసవిలో మొత్తం 40,272 వడదెబ్బ కేసులు నమోదయ్యాయి. అత్యధిక మరణాలు ఉత్తరప్రదేశ్ (36), ఆ తర్వాతి స్థానాల్లో బీహార్ (17), రాజస్థాన్ (16) ఉన్నాయి. ముఖ్యంగా, మే నెలాఖరు వరకు 56 మంది హీట్‌స్ట్రోక్ మరణాలు, 24,849 కేసులు మాత్రమే నమోదయ్యాయి. మరోవైపు దేశరాజధాని ఢిల్లీ పెరిగిన ఉష్ణోగ్రతలు, వేడిగాలులతో నిప్పుల కొలిమిలా ఉంది. ఇదిలా ఉంటే, కేంద్ర ఆరోగ్యమంత్రి జేపీ నడ్డా బుధవారం దేశంలో వడగాలుల పరిస్థితిపై సమీక్షా సమావేశం నిర్వహించారు. హీట్‌వేవ్‌పై రాష్ట్రాలకు డైరెక్టర్ జనరల్ ఆఫ్ హెల్త్ సర్వీసెస్ డాక్టర్ అతుల్ మార్గదర్శకాలు జారీ చేశారు. వడదెబ్బకు గురైన వారికి అందించాల్సిన చికిత్స, ప్రత్యేక ఏర్పాట్ల గురించి సమీక్షించారు. ఎండలు ఎక్కువగా ఉన్న సమయంలో బయటకు రావొద్దని, ఎక్కువగా ద్రవాహారం తీసుకోవాలని మార్గదర్శకాల్లో పేర్కొన్నారు.



# త్వరలోనే ఉద్యోగాల నోటిఫికేషన్

## మంత్రి శ్రీధర్ బాబు వెల్లడి

**హైదరాబాద్, ప్రజానావ:** అతి త్వరలోనే జాబ్ క్యాలెండర్ ప్రకటిస్తామని మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు తెలిపారు. ధర్నా చౌక్‌లో విద్యార్థుల ధర్నాపై మంత్రి శ్రీధర్ బాబు స్పందించారు. త్వరలోనే గ్రూప్ 2, గ్రూప్ 3 పరీక్షలు ప్రకటిస్తామని హామీ ఇచ్చారు. ఉద్యోగాల ఖాళీలను గుర్తించి అతి త్వరలోనే నోటిఫికేషన్ ఇస్తామని చెప్పారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు చెప్పిన మాటలన్నీ నెరవేరుస్తామని మాటిచ్చారు. కొందరు విద్యార్థులు, నిరుద్యోగ మిత్రులు ఈరోజు ధర్నా చేస్తున్నారన్నారు. ఉద్యోగాల భర్తీ విషయంలో లీగల్ ఇబ్బందులు రాకుండా ఉండేందుకు నిపుణులతో చర్చిస్తున్నామని అన్నారు. జీవో 46 బాధితులకు తప్పకుండా న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. ప్రభుత్వ ఖాళీలను భర్తీ చేస్తామని మంత్రి శ్రీధర్ బాబు హామీ ఇచ్చారు.

# కేజ్రీవాల్‌కు బెయిల్ మంజూరు

**న్యూఢిల్లీ, జూన్ 20 :** మద్యం విధానానికి సంబంధించిన మనీలాండరింగ్ కేసులో ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ భారీ ఊరట లభించింది. ఈ కేసులో ఢిల్లీ కోర్టు బెయిల్ మంజూరు చేసింది. ఈ నేపథ్యంలో 48 గంటల పాటు బెయిల్ ఆర్డరును నిలిపివేయాలని ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ చేసిన విజ్ఞప్తిని న్యాయస్థానం తోసిపుచ్చింది. ఈ కేసులో మార్చి 21న ఈడీ కేజ్రీవాల్‌ను ఈడీ అధికారులు అరెస్టు చేసిన విషయం తెలిసిందే. బెయిల్ పిటిషన్‌కు సంబంధించి గురువారం ఉదయం (జూన్ 20న) తీర్పు రిజర్వ్ చేసిన రౌస్ అవెన్యూ కోర్టు వెకేషన్ జడ్జి నియాయ్ బిందు.. అదే సాయంత్రం బెయిల్ ఆదేశాలు జారీ చేశారు. అయితే, బెయిల్ బాండుపై సంతకం చేసేందుకు వీలుగా 48 గంటలపాటు స్టే విధించాలని న్యాయస్థానాన్ని ఈడీ కోరింది. తద్వారా ఈ తీర్పును పై కోర్టులో సవాలు చేసేందుకు వీలు కలుగుతుందని విన్నవించింది. అయినప్పటికీ ఈడీ వాదనను తోసిపుచ్చిన కోర్టు.. అందుకు నిరాకరించింది. కేజ్రీవాల్‌కు బెయిల్ మంజూరు చేయడంపై ఆప్ నేతలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ మేరకు ఆప్ నేత, ఢిల్లీ మంత్రి అతిశీ సత్యమే గెలిచిందన్నారు. సత్యానికి కొన్నిసార్లు ఇబ్బందులు రావొచ్చేమో గానీ.. ఓటమి మాత్రం ఉండదన్నారు.

# మొఘల్ బాద్‌షా ఛైర్మన్‌గా అర్హత లేదు!

- జస్టిస్ నరసింహారెడ్డి తప్పుకోవాలి
- కమిషన్ల ఏర్పాటు ప్రజా ధనం వృథానే
- ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ సంచలన వ్యాఖ్యలు



**హైదరాబాద్, ప్రజానావ:** ముఖ్యమైన స్థానాలకు వ్యక్తులను ఎన్నుకునే ముందు ప్రభుత్వం క్షుణ్ణంగా నేపథ్యాన్ని తనిఖీ చేయాలని పేర్కొంటూ, ఇంధన విధానంపై విచారణ కమిషన్ చైర్మన్ జస్టిస్ ఎల్ నరసింహారెడ్డిని నియమించాలని బీఆర్ఎస్ నాయకుడు, మాజీ ఐపిఎస్ అధికారి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ డిమాండ్ చేశారు. నైతిక, నైతిక , సాంకేతిక కారణాలపై నిష్క్రమించారు. ప్రవీణ్ కుమార్ ఎక్స్‌లో ఒక పోస్ట్‌లో, ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ .. కమిషన్ అందించిన నోటీసుకు ప్రతిపక్ష నాయకుడు , బీఆర్ఎస్ అధ్యక్షుడు కేసీఆర్ నుండి 12 పేజీల ప్రతిస్పందన తెలంగాణను స్వయంచాలకంగా చేయడంలో చంద్రశేఖర్ రావు, అతని సాంకేతిక నిపుణుల బృందం యొక్క దృష్టి, శ్రమను స్పష్టంగా చిత్రీకరిస్తుంది. విద్యుత్ ఉత్పత్తిలో సరిపోతుంది. దక్షిణ తెలంగాణలో కృష్ణానది ఒడ్డున థర్మల్ పవర్ స్టేషన్ ఏర్పాటు నిర్ణయం తనను ఎంతగానో ఆకట్టుకుందని పేర్కొన్న ప్రవీణ్ కుమార్, 5000 మెగావాట్ల లోటు అగాధంలో ఉన్న రాష్ట్రాన్ని 20,000 మెగావాట్ల గరిష్ట స్థాయికి చేర్చడం అర్థంకాదని అన్నారు. సాధించిన. స్వతంత్ర భారతదేశంలో ఏ ముఖ్యమంత్రి చంద్రశేఖరరావు చేయనంతలో ఇంతటి బృహత్తర దార్శనికత కలిగిన ప్రాజెక్టులను రికార్డు సమయంలో చేపట్టి పూర్తి చేయలేకపోయారు. "వాస్తవానికి ఈ గొప్ప విధాన అద్భుతాలన్నింటినీ దేశవ్యాప్తంగా వ్యాపార, పబ్లిక్ పాలసీ పాఠశాలల్లో కేస్ స్టడీస్‌గా బోధించాలి. వైద్యులు అత్యవసర వార్డులలో రోగులకు చికిత్స చేసినప్పుడు, ల్యాబ్ పరీక్షల ఫలితాలలో ఖచ్చితత్వం కోసం వారు పట్టించుకోరు. కొందరు ఇలాం టి పరీక్షల్లో సమయాన్ని కూడా వృథా చేయరని, వారు మొదట ప్రాణాలను రక్షించడానికి వారి గట్ ప్రవృత్తులను అనుసరిస్తారు. 2014లో తెలంగాణ కేసు అది. లైఫ్ సపోర్ట్‌లో ఉన్న అతి పిన్న వయస్కుడైన రాష్ట్రానికి కేసీఆర్ తన కేబినెట్ సముచితంగా భావించారు. ఎమర్జెన్సీ ఎల్లప్పుడూ ప్రతిస్పందనగా ఖచ్చితత్వంపై క్షుణ్ణాన్ని కోరు తుంది, "అని ఆయన రాశారు. ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం సుపరిపాలనపై ఆసక్తి చూపి, తమకంటూ మంచి పేరు తెచ్చుకుంటే, ఇంతకుముందు ప్రభుత్వం నిర్మించిన వాటి సామర్థ్యాన్ని ఎలా మెరుగుపరచాలనే దానిపై వెంటనే దృష్టి పెట్టాలని ప్రవీణ్ కుమార్ అన్నారు. "కమీషన్ల ఏర్పాటు కేవలం సమయం, ప్రజా ధనాన్ని వృథా చేయడమే కాకుండా, ప్రస్తుత పాలక యంత్రాంగం ప్రతీకార వైఖరిని కూడా వెల్లడిస్తుంది. ఓయూ భూములను ఆక్రమించారని కుటుంబ సభ్యులు తీవ్ర ఆరోపణలు ఎదుర్కొన్న వ్యక్తి, 2006లో సీటు బెల్టు పెట్టుకోనందుకు ఎస్ఐ జరిమానా విధించినందుకు రచ్చ సృష్టించిన న్యాయమూర్తి, అలాగే బీహార్‌లో వీడ్కోలుకు హాజరుకావడానికి సహచరులు నిరాకరించిన న్యాయమూర్తి జాతీయ ప్రాముఖ్యత కలిగిన అంశంపై విచారించేందుకు ఏర్పాటైన కమిషన్‌కు 'మొఘల్ బాద్‌షా' ఛైర్మన్‌గా అర్హత లేదు," అని ఆయన అన్నారు. జస్టిస్ నరసిం హారెడ్డి, దయచేసి నైతిక, నైతిక, సాంకేతిక కారణాలతో నిష్క్రమించండి సార్. తెలంగాణ రాష్ట్రం పుట్టినప్పటి నుండి కేసీఆర్, ఆయన సాంకేతిక నిపుణుల బృందం ఏమి చేశారనే దానిపై వ్యాఖ్యానించే హక్కు మీకు లేదా తెలంగాణ ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి లేదు. తీర్పు చెప్పే హక్కు చరిత్రకు మాత్రమే ఉంది" అని ప్రవీణ్ కుమార్ జోడించారు.



# వచ్చే ఎన్నికల్లో 88 సీట్లే టార్గెట్

- పార్టీ కోసం ప్రాణాలర్పించిన కార్యకర్తలకు ఈ గెలుపు అంకితం
- కొత్తగా వచ్చే వారిని గౌరవిద్దాం
- కాంగ్రెస్ నమ్మించి మోసం చేసి అధికారంలోకి వచ్చింది
- కిషన్ రెడ్డి, బండి సంజయ్, లక్ష్మణ్

**హైదరాబాద్ బ్యూరో, ప్రజానావ:** వచ్చే శాసనసభ ఎన్నికల్లో 88 సీట్లలో గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు పనిచేయాలని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి వ్యాఖ్యానించారు. పార్లమెంట్ ఎన్నికల్లో 8 స్థానాల్లో బీజేపీ అభ్యర్థులను గెలిపించడంపై నాంపల్లి బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో గురువారం 'సెల్యూట్ తెలంగాణ' పేరిట కార్యక్రమాన్ని నిర్వహించారు. పార్లమెంట్ ఎన్నికల్లో 8 స్థానాల్లో బీజేపీ విజయ దుందుభి మోగించడంతో కేంద్రం తెలంగాణకు ఇద్దరు మంత్రులను చేసింది. కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రిగా కిషన్ రెడ్డిని, కేంద్ర హోంశాఖ సహాయ మంత్రిగా బండి సంజయ్‌ను నియమించింది. కాగా కేంద్ర మంత్రులుగా నియామకమైన తర్వాత తొలిసారి హైదరాబాద్‌కు వచ్చిన కిషన్ రెడ్డి, బండి సంజయ్ కి శ్రేణులు ఘన స్వాగతం పలికాయి. 'సెల్యూట్ తెలంగాణ' పేరిట బేగంపేట విమానాశ్రయం నుంచి బీజేపీ స్టేట్ ఆఫీస్ వరకు ఈ ర్యాలీ కొనసాగింది. మొత్తం 20 జంక్షన్ల గుండా బీజేపీ స్టేట్ ఆఫీస్ కు ఈ ర్యాలీ సాగింది. కాగా పార్టీ రాష్ట్ర కార్యాలయానికి చేరుకున్న అనంతరం కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ శ్యామ ప్రసాద్ ముఖర్జీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం సభలో బండి, కిషన్ రెడ్డిని లక్ష్మణ్ ఘనంగా సన్మానించారు. తెలంగాణలో 8 అసెంబ్లీ స్థానాల్లోనూ బీజేపీ విజయ ఢంకా మోగించింది. అప్పటి నుంచి ఇప్పటి వరకు కృతజ్ఞత సభను కూడా నిర్వహించలేదు. ఈనేపథ్యంలో అసెంబ్లీ ఎన్నికల్లో గెలిచిన 8 మంది ఎమ్మెల్యేలు, పార్లమెంట్ ఎన్నికల్లో గెలిచిన 8 మంది ఎంపీలు, రాజ్యసభ సభ్యుడు లక్ష్మణ్, ఎమ్మెల్సీ ఏవీఎన్ రెడ్డి ఒకే వాహనంపై ర్యాలీగా బయలుదేరారు. కాగా భారీగా తరలివచ్చిన బీజేపీ కార్యకర్తలు, ప్రజలకు కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ కుమార్ అభివాదం చేస్తూ పార్టీ రాష్ట్ర కార్యాలయానికి చేరుకున్నారు. ఈ సభలో కిషన్ రెడ్డి మాట్లాడుతూ.. లోక్‌సభ ఎన్నికల్లో కష్టపడి గెలిపించిన కార్యకర్తలకు సెల్యూట్ చేశారు. 8 మంది ఎమ్మెల్యేలతో పాటు 8 మంది ఎంపీలను గెలపించారని కొనియాడారు. భవిష్యత్ లో జరగబోయే అసెంబ్లీ ఎన్నికల్లో 88 సీట్లో గెలుపే లక్ష్యంగా భాగ్యలక్ష్మి అమ్మవారి ఆశీస్సులు తీసుకొని ముందుకువెళ్దామని వ్యాఖ్యానించారు. రాజ్యసభ సభ్యుడు లక్ష్మణ్ మాట్లాడుతూ.. బీజేపీ కోసం ప్రాణాలర్పించిన కార్యకర్తలకు తెలంగాణ ఎంపీల గెలుపును అంకితం చేస్తున్నట్లు చెప్పారు. కార్యకర్తల కృషి ఎంత కొనియాడినా తక్కువేనని ఆయన పేర్కొన్నారు. వేసవిలో ఎండను తట్టుకొని కార్యకర్తలు ప్రచారం చేశారని వివరించారు. 8 మంది ఎంపీలను గెలిపించిన కార్యకర్తలకు లక్ష్మణ్ సైతం సెల్యూట్ చేశారు. కిషన్ రెడ్డి, బండి సంజయ్ ఇద్దరూ సామాన్య కార్యకర్తలుగా రాజకీయ జీవితం ప్రారంభించి నేడు కేంద్ర మంత్రులుగా ఎదిగారని అభినం దించారు. పోరాట పటిమ ఉన్న కార్యకర్తలను పార్టీ తప్పకుండా గుర్తిస్తుందనేందుకు ఇది స్పష్టమైన సంకేతమని లక్ష్మణ్ తెలిపారు. 2028లో ఎన్నికల్లో తెలంగాణలో అధికారమే లక్ష్యంగా ముందుకు వెళ్లాలని సూచించారు. పార్టీలోకి కొత్తగా చేరే వారిని గౌరవిస్తూ పార్టీని మరింత బలోపేతం చేసుకుందామని సూచిం చారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ కార్యకర్తలు గెలుపొందాలని, అందుకు కష్టపడాలని కోరారు. కాంగ్రెస్ నమ్మించి మోసం చేసి తెలంగాణలో అధికారంలోకి వచ్చిందని లక్ష్మణ్ విమర్శలు చేశారు. ఇక రాష్ట్రంలో బీఆర్ఎస్ పని ఖతమైందని పేర్కొన్నారు. గోల్కొండ ఖిల్లాపై బీజేపీ జెండా ఎగురవేయడానికి కార్యకర్తలు, నాయకులంతా కలిసికట్టుగా పనిచేయాలని లక్ష్మణ్ పిలుపునిచ్చారు. ఈ సభ అనంతరం చార్మినార్ భాగ్యలక్ష్మి అమ్మవారిని కిషన్ రెడ్డి, బండి సంజయ్, లక్ష్మణ్, ఈటల తదితరులు దర్శించుకున్నారు.

# సీఎం సిద్ధరామయ్య రాజీనామా చేయాలి

- ధరల పెరుగుదలతో సామాన్యుల జీవితాలు దారుణమయ్యాయి
- త్వరలో కర్ణాటకలో అనూహ్య పరిణామాలు



**బెంగళూరు:** పెట్రోల్, డీజిల్, నిత్యావసరాల ధరలు భారీగా పెంచిన కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని పరిపాలించే అర్హత కోల్పోయిందని కర్ణాటక మాజీ సీఎం బస్వరాజ్ బొమ్మై పేర్కొన్నారు. దీనికి బాధ్యత వహిస్తూ సీఎం సిద్ధరామయ్య తక్షణం తన పదవికి రాజీనామా చేయాలని దావణగిరె బీజేపీ కార్యాలయం నుంచి ఏసీ కార్యాలయం వరకూ జరిగిన నిరసన ర్యాలీలో పాల్గొన్నారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ ధరల పెంపుతో సామాన్యుల జీవితాలు దారుణంగా మారాయన్నారు. పెట్రోల్, డీజిల్, ఇతర నిత్యావసర వస్తువుల ధరల పెంపుతో కాంగ్రెస్ పార్టీ నేతలు ప్రభుత్వ పాలన సాగించే నైతిక అర్హత కోల్పోయారన్నారు. సీఎం సిద్ధ రామయ్య రాజీనామా చేయాలన్నారు. త్వరలోనే కర్ణాటకలో అనూహ్య పరిణామాలు చోటు చేసుకుంటాయని బసవరాజు బొమ్మై తర్వాత మీడియాతో మాట్లాడుతూ చెప్పారు. కాంగ్రెస్ పార్టీ పాలనతో పరిస్థితులు దారుణంగా మారాయన్నారు. ఆ పార్టీ ఎమ్మెల్యేలే కాంగ్రెస్ అధిష్టానంపై తిరగబడే పరిస్థితులు నెలకొన్నాయన్నారు. నిధుల కొరతతో ఎమ్మెల్యేలు ప్రజల ముందుకు వెళ్లడానికే భయ పడుతున్నారన్నారు. పరిపాలన పూర్తిగా అస్తవ్యస్తంగా మారిందని, ప్రభుత్వాదేశాలను అధికారులు పట్టించుకోవడం లేదన్నారు. ఇదే పరిస్థితులు కొనసాగితే రాష్ట్రంలో ప్రభుత్వం ఉందా? లేదా? అన్న అనుమానం కలుగుతుందని ఆయన అనుమానం వ్యక్తం చేశారు.



## రాజకీయ ఒత్తిడితోనే ఈడీ సోదాలు

### పటాన్‌చెరు ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి

**హైదరాబాద్, ప్రజానావ:** రాజకీయ ఒత్తిడితోనే తన ఇంట్లో ఈడీ సోదాలు జరిగాయని పటాన్‌చెరు ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి తెలిపారు. కొండను తవ్వి ఎలుకను పట్టినట్లు చేశారని విమర్శించారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి, అతని సోదరుడు మధుసూదన్ రెడ్డి, బంధువుల ఇండ్లలో గురువారం ఏకకాలంలో ఈడీ అధికారులు సోదాలు నిర్వహించారు. సాయంత్రం వరకు ఈడీ సోదాలు జరిగాయి. ఈడీ తనిఖీలు పూర్తయిన తర్వాత మహిపాల్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ.. ఈడీ అధికారులకు పూర్తిగా సహకరించానని తెలిపారు. ఈడీ అధికారులకు ఎలాంటి ఆధారాలు దొరకలేదని పేర్కొన్నారు. కొన్ని జిరాక్స్ పేపర్లను మాత్రమే తీసుకుపోయారని చెప్పారు.



## జాతీయ నులిపురుగుల దినోత్సవ కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే శంకర్

**షాద్‌నగర్, ప్రజానావ:** షాద్ నగర్ ప్రభుత్వ బాలికల పాఠశాలలో షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ జాతీయ నులి పురుగుల దినోత్సవం కార్యక్రమాన్ని విద్యార్థినిలకు ఆల్బెండజోలు మాత్రలు వేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో షాద్ నగర్ డిప్యూటీ డీఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ విజయలక్ష్మి మాట్లాడుతూ.. ప్రతి సంవత్సరం ఆరు నెలలకు ఒకసారి ఈ జాతీయ నులిపురుగుల దినోత్సవ కార్యక్రమాన్ని భారత ప్రభుత్వం నిర్వహిస్తుందని తెలియజేశారు. నులిపురుగులు అనేవి మానవులలో ప్రేగుల నుండి పోషకాలను గ్రహించి అభివృద్ధి చెందే పరాన్న జీవులు అని, ఇవి మూడు రకాలు అని, అవి ఏలిక పాములు, నులిపురుగులు, కొంకి పురుగులు, పిల్లలు ఆరు బయట వట్టి కాళ్లతో ఆడుకొనుటవలన, చేతులు కడుక్కోకుండా ఆహారం భుజించుట వలన, బహిరంగ ప్రదేశాల్లో మలవిసర్జన చేయుట వలన, అపరిశుభ్రత పరిసరాలలో నివసించడం వలన, ఈ నులిపురుగుల సంక్రమణ వ్యాపిస్తుందని డాక్టర్ విజయలక్ష్మి చెప్పారు. ఆల్బెండజోలు మాత్రలు వేసుకొని, మిస్ అయిన పిల్లలందరూ కూడా ఈ నెల 27వ తారీకు రోజు మాప్ అప్ డే రోజు ఆల్బెండజోల్ మాత్రలు వేసుకోవాలని హెల్త్ ఎడ్యుకేటర్ జే. శ్రీనివాసులు తెలియజేశారు. కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్ జె శ్రీనివాసులు, ఆప్తాల్మిక్ ఆఫీసర్ జె శ్రీహరి, సీడీపీఓ మేడం నాగమణి, హెల్త్ సూపర్వైజర్ చంద్రకళ, శ్రీరామ, మున్సిపల్ కమిషనర్ వెంకన్న, ఎంఈఓ శంకర్ రాథోడ్, గర్ల్స్ హైస్కూల్ హెడ్మాస్టర్ శివకుమారి, ఉపాధ్యాయులు, మాజీ మార్కెట్ చైర్మన్ యాదయ్య, కాంగ్రెస్ లీడర్స్ బాబర్ ఖాన్, తిరుపతిరెడ్డి, రమేష్, కౌన్సిలర్ చెట్ల పావని, గౌస్, రవి, శ్రీకాంత్, ఏఎన్ఎంలు లక్ష్మీ, మంజుల పాల్గొన్నారు.

# పరీక్షల నిర్వహణకు ఏర్పాట్లు పూర్తి

- ఈ నెల 24 నుంచి 29 వరకు సంక్షేమ అధికారుల పరీక్షలు
- పరీక్ష కేంద్రానికి గంట ముందు చేరుకోవాలి
- మొదటి పరీక్ష ఉదయం 10 నుంచి 12:30 వరకు
- రెండవ పరీక్ష మధ్యాహ్నం 2:30 నుంచి 5 గంటల వరకు
- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



**నారాయణఖేడ్, ప్రజానావ:** గిరిజన సంక్షేమ శాఖ, సాంఘిక సంక్షేమ శాఖ, బీసీ సంక్షేమ శాఖ పరిధిలోని వసతి గృహాల్లో సంక్షేమ అధికారుల పోస్టుల కోసం నిర్వహించే గ్రేడ్ 2 పరీక్షలు ఈనెల 24వ తేదీ నుంచి 29వ తేదీ వరకు పరీక్షలు నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పరీక్షల కోసం దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు వారి కేటాయించిన పరీక్ష కేంద్రాలకు పరీక్ష సమయానికి ఒక గంట ముందు హాజరు కావాలని సూచించారు. 24 వ తేదీ నుండి ఉదయం 10 గంటలకు మొదటి సేషన్ పరీక్ష మధ్యాహ్నం రెండున్నర గంటల నుండి ఐదు గంటల వరకు రెండవ సెషన్ పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పరీక్ష సమయానికి గంట ముందు అభ్యర్థులు లోపలికి అనుమతించినట్లు తెలిపారు. పరీక్ష సమయం తర్వాత అభ్యర్థులు లోపలికి అనుమతించబడరని తెలిపారు. ఉదయం సెషన్ పరీక్షకు అభ్యర్థులు ఉదయం 8:30 నుండి 9:30 వరకు పరీక్ష కేంద్రంలోకి అనుమతించబడతారని మధ్యాహ్నం సెషన్ పరీక్షకు మధ్యాహ్నం ఒంటి గంటకు లోపల అనుమతించబడతారని. ఒక్క నిమిషం ఆలస్యమైనా పరీక్ష కేంద్రానికి అభ్యర్థులను అనుమతించ బడరన్నారు. నిర్ణీత సమయానికి పరీక్షా కేంద్రాల గేట్లు మూసివేయునట్లు తెలిపారు. పరీక్ష హాల్ లోపల చేక్- ఇన్ విధానంలో బయోమెట్రిక్ సమాచారం అతని, ఆమె, ఫోటో అభ్యర్థుల ఎడమ చేతి బొటనవేలు ముద్ర ఉంటాయి. పరీక్షా కేంద్రంలోకి సెల్ ఫోన్లు ఇతర ఎలక్ట్రానిక్ వస్తువులకు తీసుకెళ్లడం నిషేధమని అభ్యర్థులు వారి వ్యక్తిగత వస్తువులను ఉంచడానికి ఎలాంటి లాకర్ సదుపాయం ఏర్పటు చేయలేదన్నారు. బయోమెట్రిక్‌లను ఇన్విజిలేటర్ క్యాప్చర్ చేసే వరకు పరీక్ష హాల్ నుండి బయటకు వెళ్లడానికి వీలు లేదని తెలిపారు. అభ్యర్థులు పరీక్షకు వచ్చేముందు కమిషన్ వెబ్సైట్లో అందుబాటులో ఉన్న మక్ టెస్ట్ లింక్ ఉపయోగించి మాక్ టెస్ట్ ను క్షుణ్ణంగా ప్రాక్టీస్ చేయాలని సూచించారు. హాల్ టికెట్‌పై ముద్రించిన సూచనలు కూడా టీజీపీఎస్సీ వెబ్సైట్లో అభ్యర్థులు అందుబాటులో ఉన్నాయి అభ్యర్థులు సీబీఆర్టీ మోడ్ పరీక్షకు హాజరవుతున్నప్పుడు సూచనలను జాగ్రత్తగా పరిశీలించి వాటిని అనుసరించి పరీక్ష రాయాలన్నారు. అభ్యర్థులు పరీక్షకు హాజరయ్యే ముందు వారి సొంత ఆసక్తితో సూచనలు అర్థం చేసుకోవాలని అభ్యర్థులు తమ అభ్యర్థిత్వం తిరస్కరణకు గురి కాకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలన్నారు. ప్రశాంత వాతావరణంలో పరీక్షలు జరిగేలా అభ్యర్థులు పరీక్ష నిర్మాణ సిబ్బందికి సహకరించాలన్నారు. పరీక్షలు నిర్వహణకు కావలసిన అన్ని రకాల ఏర్పాట్లు పరీక్షా కేంద్రాల్లో ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పరీక్ష సమయాలలో అభ్యర్థులకు అనుకూలంగా ప్రత్యేక బస్సు సర్వీసులు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.



## ఏపీలో స్టూడియో నిర్మాణానికి ముందుకు రావాలి

### మంత్రి కందుల దుర్గేష్

**అమరావతి, ప్రజానావ:** ఆంధ్రప్రదేశ్‌లో స్టూడియోల నిర్మాణానికి ముందుకు రావాలని రాష్ట్ర పర్యాటక శాఖ, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేశ్ చిత్ర పరిశ్రమ ప్రముఖులను కోరారు. గురువారం సచివాలయం రెండో బ్లాక్‌లో మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. రాబోయే రోజుల్లో కోనసీమను అద్భుతంగా అభివృద్ధి చేస్తామని అన్నారు.కోనసీమలో సినిమా చిత్రీకరణలు పెరిగేలా చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. రాష్ట్రంలో పర్యాటక రంగానికి ఉజ్వల భవిష్యత్తు ఉందని పేర్కొన్నారు. ఎకో, టెంపుల్, అడ్వెంజర్ టూరిజాన్ని ప్రోత్సహిస్తామని వివరించారు. పర్యాటక రంగం ద్వారా నిధులు సమకూర్చుకునేలా కృషి చేస్తామని స్పష్టం చేశారు. దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి దేవాదాయశాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టారు.



# అల్బెండజోల్ మాత్రలు తప్పనిసరిగా వేయించాలి

- కలెక్టర్ సందీప్ కుమార్ ఝా
- కస్తూర్బా విద్యాలయంలో విద్యార్థినులకు మాత్రలు అందజేత
- చందుర్తి పీహెచ్‌సీ పరిశీలన

**చందుర్తి, ప్రజానావ :** ఏడాది నుంచి 19 ఏళ్లలోపు వయసు పిల్లలు, విద్యార్థులందరికీ అల్బెండ జోల్ మాత్రలు తప్పనిసరిగా వేయించాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా పిలుపునిచ్చారు. నులి పురుగుల నివారణ దినోత్సవం సందర్భం గా చందుర్తిలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో విద్యార్థినులకు కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అల్బెండజోల్ మాత్రలు అందజే శారు. అనంతరం స్కూల్ లోని తరగతి గదులు పరిశీలించి విద్యార్థులతో మాట్లాడారు. వంటగ దిలో ఆహార పదార్థాలను చూసి, వంట చేస్తున్న వారితో మాట్లాడారు. విద్యాలయంలో ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా? ఎంత మంది విద్యార్థు లు ఉన్నారో ఎస్ఓ కల్పన ను అడిగి తెలుసు కున్నారు. విద్యాలయం ఆవరణ పరిశీలించి, దానిని శుభ్రం చేయించాలని, విద్యార్థినుల కోసం ఆట స్థలం సిద్ధం చేయించాలని ఎంపీడీఓను ఆదేశించారు.

**నూతన భవనం త్వరగా పూర్తి చేయాలి**

చందుర్తిలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవర ణలో నూతన భవన నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేయాలని కాంట్రాక్టర్ ను కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. అనంతరం పీహెచ్ సీ లోని మందుల గది, రక్త పరీక్షల గది, ఇన్‌వార్డును పరిశీలించారు. సీజనల్ వ్యాధుల కు సంబంధించిన మందులు, యాంటీవీనమ్, రెబీస్ నివారణ అందుబాటులో ఉన్నాయా? అని మెడికల్ ఆఫీసర్ సంపత్ ను అడిగి తెలుసుకున్నారు. కంటి వైద్య పరీక్షలు చేసే గదిని పరిశీలించారు. దవాఖానకు రోజూ ఎంతమంది రోగులు వస్తున్నారని వివరాలు తెలుసుకున్నారు. ఆసుపత్రి ఆవరణ శుభ్రంగా ఉండాలని, నీరు నిల్వ ఉండకుండా జాగ్రతలు తీసుకోవాలని మెడికల్ ఆఫీసర్ ను కలెక్టర్ ఆదేశించారు. ఇక్కడ తహసీల్దార్ శ్రీనివాస్, ఎంపీడీవో ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.



## కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల అందజేత

**ఖైరతాబాద్, ప్రజానావ:** జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ హైదరాబాద్ అధ్యక్షుడు మాగంటి గోపీనాథ్ గురువారం ఎర్రగడ్డ సుల్తాన్‌నగర్‌లోని షంషేర్ ఫంక్షన్ హాల్‌లో వెంగల్‌రావు నగర్ డివిజన్‌కు చెందిన 16మందికి ఒక్కొక్కరికి రూ.100116 చొప్పున కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఖైరతాబాద్ డిప్యూటీ తహసీల్దార్ నవీన్, వెంగల్ రావు నగర్ డివిజన్ కార్పొరేటర్ దేదీప్య రావు, విజయ్ ముదిరాజ్, శ్యామ్ రావు, ఆంజనేయులు యాదవ్, వేణు, అంబటి రామకృష్ణ, మహబూబ్, నర్సింగ్ రావు, పవన్ ముదిరాజ్, అశోక్, బాలు రజక, వాణి, సుజాత, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఎమ్మెల్యే దానంను కలిసిన బస్తీవాసులు

**ఖైరతాబాద్, ప్రజానావ :** ఎమ్మెల్యే దానం నాగేంద ర్‌ను బుధవారం దుర్గా భవానీ బస్తీవాసులు కలిశారు. ఈ సందర్భంగా బస్తీలో కమ్యూనిటీ హాల్‌తో పాటు కొంతమంది దౌర్జన్యాల గురించి ఎమ్మెల్యేకు వివరించారు. ఈ కార్యక్రమంలో దుర్గ భవానీ నగర్ ఫేస్-1 అధ్యక్షుడు వేముల జగన్, జనరల్ సెక్రెటరీ ఓర్సు శ్రీను, ఇరగదిండ్ల కుమార్, వరికుప్పల కరుణాకర్, ఎత్తరి గోపీ, వరికుప్పల సత్యం, వరికుప్పల మహేశ్, బత్తుల మల్లేశ్, వరికుప్పల అర్జున్, ఓర్సు విజయ్, ఓర్సు శ్రీకాంత్, గుర్రం రాజు, వరికుప్పల కృష్ణ, బొంత నరేశ్‌తో పాటు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.





## సికింద్రాబాద్ ఆల్ఫా హోటల్‌పై కేసు

- కస్టమర్లకు పాడైపోయిన బిర్యానీ పెడుతున్నట్లు గుర్తించిన అధికారులు
- డేట్ బ్యాచ్ లేకుండానే బ్రెడ్, ఐస్‌క్రీమ్
- రూ.లక్ష జరిమానా విధించిన ఫుడ్ సేఫ్టీ అధికారులు

**సికింద్రాబాద్, ప్రజానావ:** సికింద్రాబాద్ ఆల్ఫా హోటల్‌పై కేసు నమోదైంది. ఆ హోటల్లో ఫుడ్ టాస్క్ ఫోర్స్ తనిఖీలు చేసింది. పాడైపోయిన మటన్‌తో బిర్యానీ తయారు చేసినట్లు అధికారులు గుర్తించారు. ఫుడ్ తయారుచేసి ఫ్రిజ్లో పెడుతున్నారు హోటల్ నిర్వాహకులు. అనంతరం కస్టమర్లు వచ్చిన వేళ దాన్ని వేడి చేసి ఇస్తున్నారు. ఆల్ఫా హోటల్‌లో నాసిరకం వస్తువులతో పాటు దుర్గంధంగా కిచెన్ ఉండడాన్ని ఫుడ్ సేఫ్టీ అధికారులు గుర్తించారు. ఆల్ఫా హోటల్‌లో తయారు చేసే బ్రెడ్ తో పాటు ఐస్ క్రీమ్ డేట్ బ్యాచ్ లేకుండా ఉన్నట్లు అధికారులు గుర్తించారు. ఆల్ఫా హోటల్‌కు నోటీసులు జారీ చేసి రూ.లక్ష జరిమానా విధించారు. ఆల్ఫా హోటల్‌తో పాటు సందర్శిని హోటల్లో కూడా అధికారులు తనిఖీలు చేశారు. మరో బార్‌లో కిచెన్‌ని తనిఖీ చేశారు. హోటళ్లు, రెస్టారెంట్లలో అధికారులు చేస్తున్న తనిఖీల్లో వరుసగా నాసిరకం ఆహార పదార్థాలు, శుభ్రత పాటించని కిచెన్ కనపడుతున్నాయి. ప్రజల ఆరోగ్యంతో హోటళ్ల నిర్వాహకులు చెలగాటం ఆడుతున్నారు.



## నులి పురుగులను నివారిద్దాం.. పిల్లలను ఆరోగ్యంగా ఉంచుకుందాం

**ఎమ్మెల్యే ముఠా గోపాల్**

**ముషీరాబాద్, ప్రజానావ :** జాతీయ నులిపురుగుల నిర్మూలన దినం సందర్భంగా ముషీరాబాద్ నియోజకవర్గం లోని బోలకపూర్ డివిజన్లోని ప్రభుత్వ బాలికల పాఠశాలతో పాటు కవాడీ గూడ డివిజన్‌లోని ఈ సేవ వద్ద ఉన్న ప్రభుత్వ ఆసుపత్రిలో ఒకటి నుంచి 19 ఏళ్ల వయసు ఉ న్న పిల్లలకు నులిపురుగుల నివారణ మాత్రలను ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్ పిల్లలకు వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తల్లిదండ్రులు తమ పిల్లలు ఆరోగ్యంగా ఉ ండాలంటే ఈ మందులు వేయించాలని కోరా రు. ఈ కార్యక్రమంలో కవాడీగూడ కార్పొరేటర్ రచన శ్రీ, బీఆర్ఎస్ రాష్ట్ర యువ నాయకుడు ముఠా జై సింహా, బోలకపూర్ డివిజన్ ప్రెసిడెంట్ వై. శ్రీనివాస్, కవాడీగూడ డివిజన్ ప్రెసిడెంట్ వల్లాల శ్యామ్ యాదవ్, కార్యదర్శి సాయి కృష్ణ, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు మహ్మద్ అలీ, రెబ్బ రామారావు, రహీం, శంకర్ గౌడ్, శివ ముదిరాజ్, శ్రీధర్ చారి, బింగి శ్రీనివాస్, మీడియా ఇన్‌చార్జి ముచ్చకుర్తి ప్రభాకర్, రామచందర్, ప్రభాకర్, రాజశేఖర్ గౌడ్, రఫీక్, హరీశ్, మహేశ్, ముఖేశ్ గౌడ్, శ్రీకాంత్, రూప, మంజుల, ఏఎంఓహెచ్ మైత్రి, వైద్యులు పాల్గొన్నారు.




## నట్టల నివారణ మందుల పంపిణీ

**ఖైరతాబాద్, ప్రజానావ:** జూబ్లీహిల్స్ డివిజన్ ఫిల్మ్‌నగర్ లోని గవర్నమెంట్ రౌండ్ టేబుల్ స్కూల్‌లో బుధవా రం విద్యార్థులకు డీ-వామిటింగ్ (నట్టల నివారణ) మందులను జూబ్లీహిల్స్ డివిజన్ కార్పొరేట ర్ వెంకటేశ్ అందజేశారు. ఈ సందర్భంగా కార్పొరే టర్ మాట్లాడుతూ సీజనల్ వ్యాధులతో అనారోగ్యాల భారి నుంచి బయటపడటానికి ఈ మందులు ఉ పయోగ పడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ డా. కౌజియా బేగం, ఆశా వర్కర్లు, స్కూల్ హెడ్ మాస్టర్ జీవన్ ప్రకాశ్, స్కూల్ సిబ్బంది, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వరద ముంపు నివారణపై ప్రత్యేక దృష్టి

**అంబర్‌పేట, ప్రజానావ:** వరద ముంపు నివారణపై బాగ్ అంబర్పేట్ కార్పొరేటర్ శ్రీమతి శ్రీ పద్మా వెంకట్ రెడ్డి ప్రత్యేక దృష్టి సాగించారు. చిన్న వర్షానికే బాగ్ అంబర్‌పేటలోని వైభవ్ నగర్, శాంతినగర్, సాయి మధురానగర్ కాలనీలు ముంపునకు గురవుతున్నా యి. ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం కోసం గురు వారం బీఆర్ఎస్ సీనియర్ నాయకులు బీ.వెంకట రెడ్డి, జీహెచ్ఎంసీ ఉన్నతాధికారులు, ప్రాజెక్టు ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ సురేశ్, మెయింటెనెన్స్ ఇంజి నీర్ పేర్రాజు, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ ప్రవీణ్, నేషనల్ హైవే డిప్యూటీ ఇంజినీర్ సరిత, డిప్యూటీ ఇంజినీర్ రేణుక, నేషనల్ హైవే ఫ్లైఓవర్ కాంట్రాక్ట్ మేనేజర్ సునీల్, యుటిలిటీ మేనేజర్ ప్రసాద్, వర్క్ ఇన్‌స్పెక్టర్ రవి నాయక్, అధికారులని సమన్వయప రిచి సమస్య పరిష్కారానికి గురువారం ముంపు ప్రాంతాల్లో సుడిగాలి పర్యటన చేశారు. ఈ కార్యక్ర మంలో బీఆర్ఎస్ నాయకులు చెంగలి చంద్రమో హన్, మిరియాల శ్రీనివాస్, గోవింద అర్జున్, అడ్వకే ట్ శ్రీహరి, ట్యూషన్ శేఖర్, సంజీవ్ కుమార్ చౌదరి, వెంకటరమణ రాజు, బాబు, అర్జున్ అప్పు, ఆర్బీఐ రమేశ్, మహేశ్ యాదవ్ తదితరులున్నారు.






జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం నిషుల్క్ ప్రభాత్ ఉ న్నత పాఠశాల (గవర్నమెంట్ హై స్కూల్ ) వెజిటేబుల్ మార్కెట్ ఖైరతాబాద్‌లో విద్యార్థులకు నులిపురుగుల నివారణ మందులను టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, ఖైరతాబాద్ కంటెస్టెడ్ ఎమ్మెల్యే పీ.విజయా రెడ్డి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఖైరతాబాద్ అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ వైద్యుడు మస్రత్ హుస్సేన్, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కరుణాకర్ రెడ్డి, ఉపాధ్యాయులు, ఆశా వర్కర్లు, ఏఎన్ఎంలు విద్యార్థులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

– ఖైరతాబాద్, ప్రజానావ



## ఆదమరిస్తే అంతే!

- చందుర్తి మండలం లింగంపేట గ్రామంలో పొలాల వద్ద ఒరిగిన విద్యుత్ స్తంభం
- చేతికందే ఎత్తులోనే విద్యుత్ వైర్లు

**చందుర్తి, ప్రజానావ:** రాజన్న సిరిసిల్ల జిల్లా చందుర్తి మండలం లింగంపేట గ్రామంలో రైతుల పొలాల వద్ద ఒరిగిన విద్యుత్ స్తంభం ప్రమాదకరంగా మారింది. విద్యుత్ వైర్లు చేతికందే ఎత్తులో ఉ ండడంతో ఎప్పుడు ఎలాంటి ప్రమాదం సంభవిస్తుందో అని రైతులు భయాందోళన చెందుతున్నారు. ఈ విషయమై విద్యుత్ అధికారులకు పలుమార్లు చెప్పినా పట్టించుకోవట్లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎలాంటి ప్రమాదం జరగకముందే అధికారులు దృష్టి సారించి చర్యలు చేపట్టాలని రైతుల కోరుతున్నారు.






# బ్రాహ్మణ సంక్షేమ పరిషత్‌కు నిధులు విడుదల చేయాలి

**బీఆర్ఎస్ నేతల డిమాండ్**

**ఖైరతాబాద్, ప్రజానావ :** బ్రాహ్మణ సంక్షేమ పరిషత్‌కు నిధులు కేటాయించాలని కోరుతూ తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ నాయకులు ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా బ్రాహ్మణ పరిషత్ మాజీ చైర్మన్ కేవీ రమణాచారి మాట్లాడుతూ బ్రాహ్మణ కులంలోనూ అనేకమంది పేదవాళ్లు వున్నారు. కేసీఆర్ సీఎం అయ్యాక బ్రాహ్మణ సంక్షేమ పరిషత్ ఏర్పాటు చేశారు.. బ్రాహ్మణుల సంక్షేమం కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోవడం లేదు అని అన్నారు. అర్చకులను ప్రతి నెల ధూపదీప నైవేద్యం ద్వారా కేసీఆర్ ఆదుకున్నారు. బ్రాహ్మణ సంక్షేమ పరిషత్‌కు రేవంత్ రెడ్డి నిధులు కేటాయించాలి.. బ్రాహ్మణ విద్యార్థులకు విదేశీ స్కాలర్‌షిప్‌ను విడుదల చేయాలి. బ్రాహ్మణ సంక్షేమ పరిషత్‌కు నిధులు విడుదల చేయడం పై క్యాబినెట్‌లో చర్చించాలి అని కోరారు. అసెంబ్లీ సమావేశాల వరకు అయినా నిధులు కేటాయించాలి.. బ్రాహ్మణ సంక్షేమ పరిషత్‌లో పని చేసే కింది స్థాయి ఉద్యోగులకు గత ఐదు నెలలుగా జీతాలు ఇవ్వడం లేదు. బ్రాహ్మణ సంక్షేమ పరిషత్‌కు నిధులు కేటాయించకపోతే బ్రాహ్మణ సంఘాలతో కలిసి సీఎం రేవంత్ రెడ్డిని కలిసే ప్రయత్నం చేస్తాం.. బ్రాహ్మణ పరిషత్‌కు కొత్త పాలకవర్గం ఏర్పాటు చేయాలి అని రమణాచారి డిమాండ్ చేశారు. ఎమ్మెల్సీ సురభి వాణీదేవి మాట్లాడుతూ బ్రాహ్మణుల్లో చాలామంది నిరుపేదలు ఉన్నారని, బ్రాహ్మణుల గురించి ఆలోచించింది కేసీఆర్ మాత్రమేనన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పీవీ నరసింహారావు బ్రాహ్మణులను ఆదుకున్నారు అని గుర్తుచేశారు. ప్రభుత్వాలు మారితే పథకాలు మంచిగా అమలు కావాలి.. ఇప్పుడున్న పరిస్థితుల్లో ప్రభుత్వం మారితే పథకాలు ఆగిపోతున్నాయి అని వాపోయారు. బ్రాహ్మణుల దగ్గర మేధాసంపత్తి తప్ప ఆస్తులు లేవని, చాలామంది బ్రాహ్మణులు ఇతర దేశాల్లో స్థిరపడ్డారన్నారు. దేశంలో బ్రాహ్మణుల పరిస్థితి దయనీయంగా ఉందని, ప్రభుత్వం నుంచి బ్రాహ్మణులకు మద్దతు ఉండాలన్నారు. విదేశాల్లో ఉన్న బ్రాహ్మణ విద్యార్థులకు ప్రభుత్వం వెంటనే స్కాలర్‌షిప్ విడుదల చేయాలి అని కోరారు. బీఆర్ఎస్ నేత దేవీప్రసాద్ మాట్లాడుతూ రమణాచారి బ్రాహ్మణ పరిషత్ చైర్మన్ అయ్యాక అనేకమంది పేద బ్రాహ్మణులకు న్యాయం జరిగింది. అనేక మంది పేద బ్రాహ్మణ విద్యార్థులు బ్రాహ్మణ సంక్షేమ పరిషత్ ద్వారా విదేశాలకు వెళ్లారు అని గుర్తు చేశారు. బ్రాహ్మణ సంక్షేమ పరిషత్‌కు నిధులు రెట్టింపు చేస్తామని కాంగ్రెస్ పార్టీ మ్యానిఫెస్టోలో చెప్పిందని, బ్రాహ్మణ పరిషత్‌లో పనిచేస్తున్న ఉద్యోగులకు జీతాలు ఇవ్వడం లేదన్నారు. విదేశాల్లో చదువుతున్న బ్రాహ్మణ విద్యార్థులు స్కాలర్‌షిప్ రాకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారు అని తెలిపారు. పేద బ్రాహ్మణుల పట్ల ప్రభుత్వం వైఖరి స్పష్టం చేయాలని, బ్రాహ్మణ సంక్షేమ పరిషత్‌కు ప్రభుత్వం నిధులు విడుదల చేయాలి డిమాండ్ చేశారు.

## నేడు అంతర్జాతీయ యోగా దినోత్సవం

**సిరిసిల్ల, ప్రజానావ:** పదో అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఆయుష్, యోగా సాధన సమితి ఆధ్వర్యంలో సిరిసిల్ల లోని ఇందిరాపార్క్ లో శుక్రవారం ఉదయం 6.30 గంటలకు యోగా కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఆయుష్ నోడల్ ఆఫీసర్ నీరజ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో ప్రజలందరూ పాల్గొని విజయవంతం చేయాలని ఆమె పిలుపునిచ్చారు.

# పనికి రావట్లేదని దారుణం

- చెంచు మహిళ మర్మాంగాలపై కారం చల్లి, డీజిల్ పోసి నిప్పంటించిన యజమాని
- నాగర్ కర్నూల్ జిల్లా కొల్లాపూర్ మండలంలో ఘటన



**నాగర్‌కర్నూల్, ప్రజానావ :** కొల్లాపూర్ మండలం మొలచింతలపల్లి గ్రామంలో దారుణం జరిగింది. పనికి రావట్లేదని చెప్పి ఓ మహిళ మర్మంగాలపై కారం చల్లి, డీజిల్ పోసి నిప్పంటించి పైశాచిక ఆనందం పొందారు. ఆమె ప్రస్తుతం ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. బాధితురాలు చెంచు మహిళ ఈశ్వరమ్మ, భర్త ఈదన్న తమ వ్యవసాయ భూమిని అదే గ్రామానికి చెందిన వెంకటేశ్ అనే వ్యక్తికి కౌలుకు ఇచ్చారు. ఆ భూమిలో వెంకటేశ్ ఫిల్టర్ ఇసుక తయారీ కేంద్రం పెట్టుకోగ తన దగ్గరే ఈదన్న, బాధితురాలు ఈశ్వరమ్మ పని చేసేవారు. ఒక రోజు భార్యాభర్తల మధ్య గొడవ జరగడంతో ఈశ్వరమ్మ తన పుట్టింటికి వెళ్లిపోయింది. దీంతో ఈశ్వరమ్మ పనికి రావట్లేదని యజమాని వెంకటేష్.. ఈశ్వరమ్మను పుట్టింటి నుండి తీసుకొచ్చి తన దగ్గరే గదిలో బంధించి పాశవికంగా దాడి చేశాడు. ఈశ్వరమ్మను మర్మంగాలపై కారం చల్లి, డీజిల్ పోసి నిప్పంటించి, కర్రలతో తీవ్రంగా కొట్టడంతో ఆమె అపస్మారక స్థితిలోకి వెళ్ళింది. విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు, గ్రామస్తులు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో పోలీసులు ఈశ్వరమ్మను ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు.



# దుర్గమ్మ బోనాల మహోత్సవంలో పాల్గొన్న ప్రభుత్వ విప్

**వేములవాడ, ప్రజానావ:** వేములవాడ పట్టణంలోని 14వ వార్డు న్యూ అర్బన్ కాలనీలో గోత్రాల సంఘం వారి ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన దుర్గమ్మ బోనాల మహోత్సవంలో ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యుడు ఆది శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ను సంఘ సభ్యులు ఘనంగా సన్మానించారు. అనంతరం విప్ అమ్మవారిని దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.




# నితీష్ ప్రభుత్వానికి షాక్

- 65 శాతం రిజర్వేషన్ల పెంపు చెల్లదు
- బీహార్ హైకోర్టు సంచలన తీర్పు

**బీహార్:** బీహార్ ప్రభుత్వానికి హైకో ర్టులో పెద్ద షాక్ తగిలింది. రాజకీయాల కోసం పెంచిన రిజర్వేషన్ల చట్టం చెల్లదని హైకోర్టు స్పష్టం చేసింది. బీహార్ ప్రభుత్వం బీసీ, ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్లను 50 శాతం నుంచి 65 శాతా నికి పెంచింది. ఈ మేరకు నితీష్ కుమార్ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఇందులో షె డ్యూల్డ్ కులాలకు 20 శాతం, షెడ్యూల్డ్ తెగలకు 2 శాతం, ఇతర వెనుకబడిన తరగతులకు 43 శాతం, అత్యంత వెనుకబడిన తరగతులు ఉన్నాయి. ఇక ఓపెన్ మెరిట్ కేటగిరీ నుంచి వచ్చేవారికి మాత్రం 35 శాతానికి పరిమితం చేసింది. మొత్తం ఈ రిజర్వేషన్లు, ఈ డబ్ల్యూసీ రిజర్వేషన్లతో కలిపితే 75 శాతం అవుతున్నా యి. దాంతో రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయంపై చా లా మంది కోర్టుల్లో కేసులు వేశారు. విచారిం చిన కోర్టు రిజర్వేషన్ల పెంపు చెల్లదంటూ రద్దు చేసింది. ఈ పెంచిన రిజర్వేషన్లు రాజ్యాంగ విరుద్ధమని.. సమానత్వాన్ని తుంచివేస్తున్నా యని తెలిపింది. ఆర్టికల్ 14, 15, 16 ప్రకారం సమానత్వ నిబంధనలను ఉల్లంఘిస్తు న్నాయని.. కాబట్టి ఇవి సమాజానికి మంచివి కావంటూ తెలిపింది కోర్టు. దీంతో ఇప్పుడు దేశ వ్యాప్తంగా నితీష్ ప్రభుత్వంపై విమర్శలు వస్తున్నాయి.




# తెలుగు రాష్ట్రాల్లో జియో ప్రభంజనం!

**ఢిల్లీ :** దేశీయ టెలికం దిగ్గజం రిలయన్స్ జియో తెలుగు రాష్ట్రాల్లో ప్రభం జనం సృష్టిస్తోంది. రోజురోజుకి సరికొత్త కస్టమర్లతో జియో దూసుకుపోతోంది. వినియోగదారులను ఆకట్టుకోవడంలో జియోనెట్ వర్క్ దూసుకుపోతోంది. ట్రాయ్ విడుదల చేసిన తాజా టెలికాం చందాదారుల గణాంకాల ప్రకారం, రిలయన్స్ జియోలో ఈ ఏడాది ఏప్రిల్ నెలలో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో కలిపి 1.56 లక్షలకు పైగా కస్టమర్లు కొత్తగా వచ్చి చేరారు. ట్రాయ్ గణాంకాల ప్రకారం ఏప్రిల్ నెలలో జియో అత్యధికంగా 1,56,296 మంది మొబైల్ చందాదారులను చేర్చుకుంది. దీంతో తెలుగు రాష్ట్రాల్లో జియో కస్టమర్ల సంఖ్య ఏప్రిల్ నెలాఖరి నాటికి 3.29 కోట్లకు చేరుకుంది. ఇదే నెలలో ఎయిర్టెల్ లో 55 వేల మంది కొత్త మొబైల్ చందాదారులు చేరారు. మరో వైపు ప్రభుత్వ రంగ టెలికాం సంస్థ బీఎస్ఎన్ఎల్ లో భారీగా 2.57 లక్షల మంది కస్టమర్లను కోల్పోయింది. వోడాఐడియా కూడా 23,456 మంది కస్టమర్లను కోల్పోయింద. ఏప్రిల్ నెలలో దేశవ్యాప్తంగా కూడా జియో తన ఆధిపత్యాన్ని కొనసాగించింది. జియో లో 26.8 లక్షల మంది కొత్త చందాదారులు చేరారు. ఈ గణాంకాల ప్రకారం ఏప్రిల్ 2024 నాటికి దేశంలో మొత్తం జియో మొబైల్ కస్టమర్ల సంఖ్య 47.24 కోట్లకు చేరుకుంది.


7.52 లక్షల కొత్త కస్టమర్లు, 26.75 కోట్ల మొత్తం కస్టమర్లతో ఎయిర్టెల్ తర్వాత స్థానంలో ఉంది. దేశీయం గా మొత్తం టెలికాం యూజర్ల సంఖ్య ఏప్రిల్ నాటికి 120 కోట్లు దాటడం విశేషం.

# టాటా నెక్సాన్ సరికొత్త రికార్డు!




**ముంబై:** భారతదేశంలో కార్ల అమ్మకాలు ఇటీవల కాలంలో గణనీయంగా పెరిగాయి. ముఖ్యంగా దేశీయ కంపెనీలు తక్కువ ధరకే బడ్జెట్ ధరల్లో కార్లను లాంచ్ చేయడంతో సొంత కారు కొనుగోలు చేయాలను కునే వారి కలను నెరవేర్చుకుంటున్నారు. దేశీయ కంపె నీల్లో టాటా కంపెనీ కార్లను వినియోగదారులు అమితం గా ఇష్టపడుతున్నారు. తాజాగా టాటా మోటార్స్ రిలీజ్ చేసిన నెక్సాన్ కారు ఓ సరికొత్త రికార్డును కైవసం చేసుకుంది. లాంచ్ చేసిన కేవలం 7 సంవత్సరాలలో 7 లక్షల యూనిట్లను విక్రయించింది. 2017లో ప్రారంభిం చిన నెక్సాన్ రిలీజ్ సమయం నుంచి దాని ప్రత్యేక ఫీచర్ల వినియోగదారుల ఆదరణ పొందింది. ఈ నేపథ్యంలో వరుసగా మూడు సంవత్సరాలు అంటే 2021 నుంచి 2023 వరకూ భారతదేశంలో అత్యధికంగా అమ్ముడవు తున్న ఎస్‌యూవీగా నిలిచింది. టాటా నెక్సాన్ భారతీయ కార్లు అయిన మారుతి సుజుకి బ్రెజ్జా, హ్యుందాయ్ వెన్యూ, కియా సోనెట్ వంటి కార్లకు గట్టి పోటినిచ్చింది. ఈ నేపథ్యంలో ప్రస్తుతం టాటా నెక్సాన్ కార్లపై కంపెనీ ఇచ్చే తగ్గింపుల గురించి ఓ సారి తెలుసుకుందాం. భారతదేశంలోని టాటా మోటార్స్ డీలర్షిప్స్ అత్యధికంగా అమ్ముడైన కారు టాటా నెక్సాన్ నిలవడంతో ఆ కారుపై కంపెనీ ప్రత్యేక తగ్గింపులను అందిస్తుంది. ముఖ్యంగా ఈ కారును బుక్ చేసుకుని డెలివరీ కోసం చూస్తున్న కస్టమర్లకు దాదాపు రూ.లక్ష వరకూ ప్రత్యేక తగ్గింపులను ఇస్తుంది. ఇటీవల టాటా నెక్సాన్ గ్లోబల్ ఎన్‌సీఏపీ నుంచి నుండి 5-స్టార్ రేటింగ్ పొందిన భారతదేశంలో మొట్టమొదటి కారుగా నిలిచింది. ఫిబ్రవరి 2024లో 2022 జీఎన్‌సీఏపీ ప్రోటోకాల్ కింద 5 స్టార్ రేటింగ్ లభించినందున క్రాష్ టెస్టుల్లో కూడా ఈ కారు ప్రత్యేకంగా నిలిచింది. అలాగే ఇటీవల తాజాగా నెక్సాన్ ఈవీ కూడా క్రాష్ టెస్ట్‌లో ఫైవ్ స్టార్ రేటింగ్ పొందింది. ముఖ్యంగా నెక్సాన్ గత రెండేళ్లలోనే 3 లక్షలకు పైగా యూనిట్లు సేల్ చేసింది. పెట్రోల్, డీజిల్, ఎలక్ట్రిక్ పవర్ ట్రైన్ల శ్రేణిలో అందుబాటులోకి తీసుకువచ్చిన కార్లల్లో నెక్సాన్ ముందు వరుసలో ఉంటుంది. ఈ నేపథ్యంగా నెక్సాన్ కార్ల అమ్మకాల గురించి టాటా ప్యాసింజర్ ఎలక్ట్రిక్ మొబిలిటీ లిమిటెడ్ చీఫ్ కమర్షియల్ ఆఫీసర్ వివేక్ శ్రీవత్స మాట్లాడుతూ నెక్సాన్ 2017లో ప్రారంభించినప్పటి నుంచి డిజైన్, భద్రత, సౌకర్యం, డ్రైవింగ్ విషయాల్లో కొత్త ప్రమాణాలను నెలకొల్పిందని ఆనందం వ్యక్తం చేశారు. గత ఏడు సంవత్సరాలుగా కస్టమర్లు ప్ర త్యేకంగా కోరుకున్న కారుగా నెక్సాన్ నిలిచిందని వివరిం చారు. ముఖ్యంగా ఆటోమొబైల్ రంగంలో నెక్సాన్ తన కంటూ ఓ ప్రత్యేక గుర్తింపును తీసుకువచ్చిందని పేర్కొన్నారు. కాబట్టి రానున్న రోజుల్లో ప్రత్యేక అప్‌డేటెడ్ వెర్షన్లతో నెక్సాన్ మోడల్‌ను ముందుకు తీసుకెళ్తామని వివరించారు.

## ఓలా ఎలక్ట్రిక్ ఐపీఓకు సెబీ గ్రీన్ సిగ్నల్




**ఢిల్లీ :** విద్యుత్తు ద్విచక్ర వాహన తయారీ సంస్థ ఓలా ఎలక్ట్రిక్ ఐపీఓకు సెబీ ఆమోదం లభించింది. డిసెంబర్‌లో ఈ కంపెనీ పబ్లిక్ ఇష్యూ కోసం ప్రాథమిక పత్రాలు సమర్పించింది. సెబీ నుంచి ఐపీఓ కోసం అనుమతి పొందిన తొలి ఈవీ స్టార్టప్ ఇదే కావడం గమనార్హం. ఐపీఓ ద్వారా మొత్తం రూ.7,250 కోట్లు సమీకరించాలని ఓలా ఎలక్ట్రిక్ లక్ష్యంగా నిర్దేశించుకుంది. కొత్త షేర్ల జారీ ద్వారా రూ.5,500 కోట్లు, ఆఫర్ ఫర్ సేల్ కింద 9.52 కోట్ల షేర్లను విక్రయించనుంది. ఓలా ఎలక్ట్రిక్ వ్యవస్థాపకుడు భవీశ్ అగర్వాల్ 47.3 మిలియన్ షేర్లను, సంస్థ ప్రారంభంలో పెట్టుబడులు పెట్టిన ఆల్ఫావేవ్, ఆల్పైన్, మ్యాట్రిక్స్ 47.89 మిలియన్ షేర్లను ఆఫర్ ఫర్ సేల్ రూపంలో విక్రయించనున్నారు. ఐపీఓ ద్వారా సమీకరించిన నిధులను మూలధన వ్యయం, రుణ చెల్లింపులు, పరిశోధన- అభివృద్ధి సహా కంపెనీ విస్తరణ, సాధారణ కార్పొరేట్ అవసరాలకు వినియోగించనున్నట్లు ఓలా ఎలక్ట్రిక్ తెలిపింది. ఈవీలు సహా బ్యాటరీ ప్యాక్‌లు, మోటార్లు వంటి కీలక ఈవీ పరికరాలను ఈ కంపెనీ తయారుచేస్తోంది.

## ఇంధన వనరులపై అదానీ గ్రూప్స్ ఫోకస్




**ముంబై:** అదానీ గ్రూప్ పునరుత్పాదక, ప్రత్యామ్నాయ ఇంధన వనరులపై పెద్ద ఎత్తున దృష్టి పెడుతోంది. ఇందుకోసం వచ్చే పదేళ్లలో 10,000 కోట్ల డాలర్లకు (సుమారు రూ.8.34 లక్షల కోట్లు) పైగా పెట్టుబడులు పెట్టనుంది. క్రిసిల్ నిర్వహించిన ఒక సదస్సులో అదానీ గ్రూప్ చైర్మన్ గౌతం అదానీ ఈ విషయం వెల్లడించారు. హరిత ఇంధన ఉత్పత్తికి అవసరమైన యంత్రాల తయారీతో పాటు, వాటి నుంచి విద్యుత్ ఉత్ప త్తి వరకు ఈ పెట్టుబడుల్లో భాగమన్నారు. సౌర, పవన విద్యుత్ ఉత్పత్తికి అవసరమైన ప్యానల్స్, టర్బైన్లు, హరిత ఉదజని తయారీకి అవసరమైన ఎలక్ట్రోలైజర్లనూ అదానీ గ్రూప్ తయారు చేయనుంది.'లక్ష' కోట్ల డాలర్ల అవకాశం: పునరుత్పాదక, ప్రత్యామ్నాయ ఇంధన ప్రాజెక్టులతో పాటు డిజిటల్ మౌలిక సదుపాయాల్లో కీలకమైన డేటా కేంద్రాలపైనా ప్రత్యేక దృష్టి పెడుతున్నట్టు అదానీ తెలిపారు. ఈ రెండు రంగాల్లోనే దేశంలో లక్ష కోట్ల డాలర్లకు పైగా వ్యాపార అవకాశం ఉందన్నారు. పునరుత్పాదక, ప్రత్యామ్నాయ ఇంధన ప్రాజెక్టుల్లో భాగంగా గుజరాత్‌లోని కచ్ జిల్లాలో 30,000 మెగావాట్ల ఉత్పత్తి సామర్థ్యంతో ప్రపంచంలోనే అతి పెద్ద పార్కు ఏర్పాటు చేస్తున్నట్టు చెప్పారు. ఈ ప్రాజెక్టు పూర్తయితే తమ పునరుత్పాదక ఇంధన ఉత్పత్తి సామర్థ్యం 2030 నాటికి 50,000 మెగావాట్లకు చేరుతుందన్నారు.

# కల్కి ఓ అద్భుత సినిమా

## ప్రీ రిలీజ్ వేడుకల్లో ప్రముఖుల ఆనందం

కథే కాదు... ఆ ప్రపంచానికి సంబంధించిన విజువల్స్ మొదలు కొని ప్రతి అంశాన్నీ ఊహించుకుని భవిష్యత్తుతో ముడిపడిన ఓ అద్భుతమైన సినిమాని తెరకెక్కించాడు నాగ్ అశ్విన్. ఇందులో నేనొక భాగం కావడం నాకెంతో గర్వకారణం అన్నారు ప్రముఖ నటుడు అమితాబ్ బచ్చన్. ఆయన ఓ కీలక పాత్రలో నటించిన చిత్రం 'కల్కి 2898 ఎ.డి'. ప్రభాస్ కథానాయకుడు. అమితాబ్ బచ్చన్ మాట్లాడుతూ 'ఈ సినిమా ఓ కొత్త ప్రపంచం. నాకు ఎప్పటికీ మరిచిపోలేని అనుభవాన్నిచ్చింది. నాగ్ అశ్విన్ ఈ కథ చెప్పినప్పుడు ఆశ్చర్యపోయాను. ఏం తాగితే ఇలాంటి ఆలోచనలు వస్తాయా అనిపించింది. నిర్మాత అశ్వనీదత్ లాంటి నిర్మాతని ఇదివరకు నేనెప్పుడూ కలవలేదు. ఆయన వ్యక్తిత్వం ఎంతో గొప్పది' అన్నారు. దీపికా పదుకొణె కథానాయిక. కమల్ హాసన్ ప్రతినాయకుడిగా నటించారు. వైజయంతీ మూవీస్ పతాకంపై సి.అశ్వనీదత్ నిర్మించారు. ఈ చిత్రం ఈ నెల 27న ప్రేక్షకుల ముందు కొస్తోంది. ఈ సందర్భంగా బుధవారం రాత్రి ముంబయిలో చిత్రబృందం విడుదలకు ముందస్తు వేడుకని నిర్వహించింది. ఈ సందర్భంగా యువ కథానాయకుడు రానా దగ్గుబాటి అడిగిన పలు ప్రశ్నలకు చిత్రబృందం సమాధానమిచ్చింది. వేడుకలో తొలి టికెట్‌ని అమితాబ్ బచ్చన్ కొని కమల్‌హాసన్‌కి అందజేశారు. ఈ సందర్భంగా కమల్‌హాసన్ మాట్లాడుతూ 'ఇలా తొలి ఆట తొలి టికెట్‌ని పొందే అవకాశం 'షోలే' సినిమాకి దక్కుంటే బాగుండేది. కొన్ని వారాలపాటు ఆ సినిమా టికెట్ కోసం ఎదురు చూడాల్సి వచ్చింది. అప్పట్లో ఆ సినిమాని చూసిన అభిమానులకంటే ఎక్కువగా ఇప్పుడు 'కల్కి 2898 ఎ.డి'ని చూస్తారని ఆశిస్తున్నా. నా గురువు, మార్గదర్శి బాలచందర్‌లాగా అసాధారణమైన మనుషులు చాలా సాధారణంగా కనిపిస్తుంటారు. అందుకే అలాంటివాళ్లతో మాట్లాడేవరకూ వాళ్లపై ఓ అభిప్రాయానికి రాను. సాధారణమైన వ్యక్తిలాగే వచ్చిన నాగ్ అశ్విన్ కథ చెప్పడంలో నేర్పుని చూసి అద్భుతం అనిపించింది. సినిమానీ అంతే నేర్పుగా తెరపైకి తీసుకొచ్చాడు' అన్నారు. ప్రభాస్ మాట్లాడుతూ 'నేను కన్న కలల కంటే గొప్పది ఈ సినిమా. అమితాబ్ బచ్చన్, కమల్ హాసన్, దీపికా పదుకొణెలతో కలిసి నటించడం అద్భుతమైన అనుభవం' అన్నారు. దీపికా పదుకొణె మాట్లాడుతూ 'ఇందులో నేను తల్లి పాత్రలో కనిపిస్తా. నాగ్ అశ్విన్ కథ చెప్పినప్పుడు ఇదివరకెప్పుడూ లేని ఓ కొత్త అనుభవం కలిగింది' అన్నారు. ఈ కార్యక్రమంలో అశ్వనీ దత్, ప్రియాంక దత్, స్వప్న దత్ పాల్గొన్నారు.





# లక్కీ భాస్కర్‌తో వస్తున్న దుల్కర్

విభిన్న భాషల్లో సినిమాలు చేస్తూ నటుడిగా జాతీయ స్థాయిలో చక్కని గుర్తింపు సొంతం చేసుకున్నారు దుల్కర్ సల్మాన్. తెలుగులోనూ 'మహానటి', 'సీతారామం' లాంటి చిత్రాలతో విజయాలను అందుకున్నారు. ఆయన తాజాగా నటిస్తున్న పాన్ ఇండియా చిత్రం 'లక్కీ భాస్కర్'. వెంకీ అట్లూరి దర్శకత్వం వహిస్తున్నారు. ప్రముఖ నిర్మాణ సంస్థ సితార ఎంటర్టైన్‌మెంట్స్ భారీ బ్జడెట్‌తో నిర్మిస్తోంది. 'లక్కీ భాస్కర్' చిత్రంలో బ్యాంక్ క్యాషియర్‌గా మునుపెన్నడూ చూడని కొత్త లుక్‌లో దుల్కర్ సల్మాన్ కనిపించ నున్నారు. ఈ చిత్రం నుంచి 'కోపాలు చాలండి శ్రీమతి గారు...కొంచెం కూల్ అవ్వండి మేడం గారు' అంటూ సాగే గీతాన్ని యూనిట్ బుధవారం విడుదల చేసింది. జీవీ ప్రకాశ్ కుమార్ ప్రత్యేక శైలిలో స్వరపరిచిన ఈ గీతాన్ని విశాల్ మిశ్రా, శ్వేతా మోహన్‌లు ఆలపించారు. శ్రీమణి సాహిత్యం ఈ గీతానికి ప్రత్యేకాకర్షణగా నిలిచింది. దుల్కర్ సరసన మీనాక్షి చౌదరి కథానాయికగా నటిస్తున్నారు. సూర్యదేవర నాగవంశీ, సాయిసౌజన్య నిర్మిస్తున్న ఈ చిత్రానికి సినిమాటోగ్రఫీ: నిమిష్ రవి, ఎడిటర్: నవీన్ నూలి

# దీపికకు ప్రభాస్ చేయూత..

## నైస్ అంటూ అమితాబ్ ప్రశంస

'భైరవ అంథమ్' ఇండియన్స్ బిగెస్ట్ సాంగ్ అఫ్ ది ఇయర్ గా టాప్ చార్ట్ లో వుంది. ఈ మల్టీలింగ్వెల్, మైథాలజీ -ఇన్స్పైర్డ్ సైన్స్ ఫిక్షన్ విజువల్ వండర్ జూన్ 27న ప్రపంచ వ్యాప్తంగా గ్రాండ్ గా విడుదల కానుంది. ఈ నేపథ్యంలో మేకర్స్ ముంబై లో గ్రాండ్ గా ప్రీరిలీజ్ ఈవెంట్ నిర్వహించారు. ఈ ఈవెంట్ లో కల్కి టీంతో హ్యాండ్సమ్ హంక్ రానా దగ్గుబాటి ఇంటరాక్షన్ స్పెషల్ ఎట్రాక్షన్ గా నిలిచింది. కాగా కల్కిలో దీపిక గర్భవతిగా కనిపించింది. విశేషమేమిటంటే.. ఇప్పుడు నిజ జీవితంలోనూ దీపికా పదుకోణె గర్భంతో ఉంది. ముంబై' కల్కి 2898 ఏడీ' ప్రీ రిలీజ్ ఈవెంట్ దీపికా హాజరైంది. అయితే నిండు గర్భంతో ఉన్న ఆమె స్టేజి మీద నుంచి కిందకు దిగుతున్న సమయంలో ప్రభాస్ చెయ్యి అందించి సహాయం చేశారు. అదే సమయంలో అక్కడ ఉన్న అమితాబ్ బచ్చన్ సరదాగా ప్రభాస్, దీపికను సరదాగ ఆట పట్టించారు. ప్రభాస్ భుజం తట్టి నైస్ అన్నట్టు ప్రోత్సహించారు. దీనికి సంబంధించిన వీడియో ఇప్పుడు సామాజిక మాధ్యమాల్లో వైరల్ గా మారింది. మహిళలను గౌరవించడం ప్రభాస్ తర్వాతే ఎవరైనా, పాన్ ఇండియా స్టార్ సింప్లిసిటీకి ఇది నిదర్శనమంటూ అభిమానులు, నెటిజన్లు కామెంట్ల వర్షం కురిపిస్తున్నారు.



# పుష్ప రిలీజ్ రోజే ఛావా విడుదల

## రెంటిలోనూ రష్మికే హీరోయిన్

ఐకాన్ స్టార్ అల్లు అర్జున్, నేషనల్ క్రష్ రష్మిక మందన్న కలిసి నటిస్తున్న సినిమా 'పుష్ప - 2 ది రూల్'. సుకుమార్ ఈ సినిమాకి దర్శకత్వం వహిస్తున్నారు. ఈ సినిమా ఆగస్టు 15న రిలీజ్ కాలవాల్సి ఉండగా, షూటింగ్ ఆలస్యంతో డిసెంబర్ 6కు మార్చారు. అయితే, రష్మిక మాత్రం ఈ విషయంలో అసంతృప్తిగా ఉన్నారట. ఎందుకు అంటే.'ఛావా' కూడా అదేరోజు.. రిలీజ్ కాబోతోంది. పుష్ప' సినిమాతో పాన్ ఇండియా స్టార్ అయిపోయింది రష్మిక. దీంతో ఆమె ఫాలోయింగ్ పెరిగిపోయింది. ఆ సినిమా తర్వాత వరుస అవాకాశాలతో దూసుకుపోతోంది. పుష్ప తర్వాత మరో భారీ హిట్ సినిమా 'యానిమల్'. దీంతో రష్మికకు బాలీవుడ్ లో కూడా విపరీతమైన ఫాలోయింగ్ పెరిగిపోయింది. వరుస ప్రాజెక్ట్ లతో బిజీ బిజీగా ఉంది. విక్కీ కౌశల్ తో ఆమె నటించిన సినిమా 'ఛావా'. ఛత్రపతి శివాజి జీవిత కథ ఆధారంగా ఈసినిమా తెరకెక్కుతోంది. అయితే, ఆ సినిమా కూడా డిసెంబర్ 6నే రిలీజ్ అవుతుందట. దీంతో రెండు సినిమాల మధ్య పోటీ ఉంటుందని, ఏదో ఒక సినిమాపై ఎఫెక్ట్ పడే అవకాశం ఉందని భావిస్తున్నారట రష్మిక. రెండు సినిమాలపై భారీ అంచనాలు ఉన్నాయి. 'పుష్ప' ఇప్పటికే బాలీవుడ్ ని షేక్ చేయడం, ఛత్రపతి శివాజీ లాంటి పవర్ ఫుల్ కథ కావడంతో రెండు సినిమాలపై భారీ అంచనాలు ఉన్నాయి ప్రేక్షకుల్లో. రెండు సినిమాల మధ్య పోటీ ఉ ంటుందని అనుకుంటున్నారట. అయితే బీ టౌన్ లో వినిపిస్తున్న మరో వార్త ఏంటంటే? 'ఛావా' సినిమాని పోస్ట్ పోన్ చేసే యోచనలో ఉన్నారట మేకర్స్. పుష్ప - 2' సినిమా నుంచి రిలీజైన రెండు పాటలు, అల్లు అర్జున్ లుక్ అన్నీ ప్రేక్షకులను తెగ ఆకట్టుకున్నాయి. ముఖ్యంగా బన్నీ ఫ్యాన్స్ అయితే ఫిదా అయిపోయారు. దీంతో ఎప్పుడెప్పుడు సినిమా రిలీజ్ అవుతుందా అని వెయిట్ చేశారు చాలామంది. అయితే, ఇప్పుడు దాన్ని పోస్ట్ పోన్ చేస్తూ ప్రకటించారు.




# ప్రైవేట్ స్కూళ్ల విద్యా వ్యాపారం

## పిల్లల చదువు భారం తడిసి మోపెడు

**నిజామాబాద్, ప్రజానావ:** ప్రైవేటు పాఠశాలల తీరుపై విద్యాశాఖ అధికారుల్లో పూర్తిగా నిర్లక్ష్యం కనిపిస్తోంది. కనీస వసతులు కరవైనా పట్టించుకోవడంలేదన్న ఆరోపణలు వెల్లువెత్తున్నాయి. ఫీజుల విషయంలో ఇప్పటికే విద్యార్థి సంఘాలు పలు మార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా.. వాటి నియంత్రణ దిశగా కనీస చర్యలకు చేపట్టలేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. బడి ఆవరణలో ఎట్టిపరిస్థితుల్లో విద్యను వ్యాపారం చేసేలా పుస్తకాలు, ఏకరూప దుస్తులను విక్రయించవద్దనే నిబంధనను ఉల్లంఘిస్తున్నా..చూసీ చూడనట్లు వ్యవహరిస్తున్నారు. అనుమతులు సహా ఇతర వ్యవహారాల్లోనూ పర్యవేక్షణ కొనసాగించడం లేదు. కమీషన్లతో వ్యాపారం .. కొన్ని పాఠశాలల యాజమాన్యాలు ఆయా పుస్తక విక్రయ దుకాణాలతో ముందస్తు ఒప్పందాన్ని కుదుర్చుకుంటున్నాయి. కొన్ని ప్రైవేటు బడుల్లో ఫీజులుం కొనసాగుతోంది. వసతులు, సౌకర్యాలు ఎలా ఉన్నా నాణ్యమైన విద్య ముసుగులో అక్రమార్జనకు కొన్ని పాఠశాలలు తెరతీస్తున్నాయి. బడుల్లో పుస్తకాలు, ఏకరూప దుస్తులను విక్రయించవద్దని.. ప్రభుత్వం, న్యాయస్థానం ఆదేశించినా జిల్లాలో ఆ వ్యవహారం బాహాటంగానే సాగుతోంది. కాసుల కక్కుర్తితో బడిలో వ్యాపారం నడుస్తోంది. తప్పనిసరి పరిస్థితుల్లో విద్యార్థుల తల్లిదండ్రులు వారు చెప్పిన ఫీజును కాదనలేక.. పుస్తకాలను మరో చోట కొనలేక నానాతంటాలు పడుతున్నారు. ఎల్‌కేజీ విద్యార్థి పుస్తకాలకే రెండువేల వరకు ఖర్చవుతోంది. ఇక కెజీ పెరిగిన కొద్దీ రకరకాల పుస్తకాలు కావాలంటే జేబు గుల్లకాక తప్పడంలేదు. వీటికితోడుగా రాత కోసం మరో 10 నోటు పుస్తకాలను కొనాల్సిందే. బడికి బస్సులోనే పంపాలి. ఇందుకోసం నెలకు రవాణా రుసుం కట్టాలి. పుస్తకాలకు డ్రెస్‌లకు మరో రెండు వేలు, బెల్టు, బ్యాగు, బూట్లు ఇతర నోటు పుస్తకాలకు మరో మూడు వేలు వసూల చేస్తున్నారు. పిల్లలుఫలానా షాపులోనే ఇవన్నీ కొనే విధంగా రహస్య ఒప్పందాలు కొందరు కుదుర్చుకున్నట్లు సమాచారం. పుస్తక దుకాణాల వారే అధికంగా అన్ని పాఠశాలలతో ఒప్పందాన్ని కుదుర్చుకున్నట్లు తెలిసింది. ఒక్కో పాఠశాల నుంచి సుమారు 400 నుంచి 1200 మంది పిల్లలు ఉంటున్నారు. ఇలా వారి సంఖ్యను బట్టి బడులకు కమీషన్ అందిస్తున్నట్లు తెలుస్తోంది. పిల్లలకు అవసరమైన పాఠ్య పుస్తకాలు, రాత పుస్తకాలన్నీ అక్కడే కొనాలే నిబంధనను పెడుతున్నారు. దీంతో విధిలేని పరిస్థితుల్లో విద్యార్థుల తల్లిదండ్రులు వారి చెప్పిన ధరలకే తీసుకోవాల్సి వస్తోంది. ఇలా జిల్లా వ్యాప్తంగా కొన్ని విద్యాసంస్థలు కోట్ల రూపాయల్లో లావాదేవీలు చేస్తున్నాయంటే అతిశయోక్తి కాదు. ఒక్కో బడిలో ఒక్కో విధమైన ధరల్ని నిర్ణయించారు. తరగతుల వారీగా పాఠ్యపుస్తకాలతోపాటుగా నోటు పుస్తకాలను అమ్ముతున్నారు. ఏ ఒక్కటి తీసుకోకున్నా ఒప్పుకోవడం లేదు. పట్టణంలో ఒకటి రెండు బడులకు మినహాయిస్తే ఏ ఒక్క చోట విద్యార్థులు ఆడుకునేందుకు మైదానాలు లేవు. పైగా విద్యార్థులకు క్రీడల కోసం కొన్ని చోట్ల ప్రత్యేక ఫీజు వసూలు చేస్తున్నారు. మైదానం సంగతేంటని.. తల్లిదండ్రులు ప్రశ్నిస్తే వారంలో ఒక రోజు పట్టణశివారులో ఉన్న మైదానానికి పిల్లలను బస్సులో తీసుకెళ్తామనే సమాధానాలు వినిపిస్తున్నాయి.

# పాఠశాలల్లో యోగాకు ప్రణాళిక

- స్కూళ్లలో కరికులమ్‌లో చేర్చే యత్నాలు
- పిల్లలకు యోగాతో సంపూర్ణ ఆరోగ్యం



**న్యూఢిల్లీ, జూన్ 20 :** ప్రభుత్వ పాఠశాలల్లో వ్యాయామ విద్యను బలోపేతం చేసేందుకు ప్రభుత్వాలు కార్యాచరణ ప్రణాళిక రూపొందిస్తున్నాయి. ఆట పాటలు, యోగాసనాలతో పిల్లల్లో మానసిక ఆరోగ్యం నింపేందుకు రంగం సిద్ధం చేస్తున్నాయి. క్రీడాంశాల్లో యోగగాను జోడించి అనేక ప్రభుత్వాలు ముందుకు సాగుతున్నాయి. ప్రతి ఏటా విద్యాశాఖ ఉపాధ్యాయులకు పాఠ్యాంశాలపై పట్టు సాధించేందుకు అవసరమైన వృత్తి నైపుణ్యాలను అందిస్తోంది. ప్రత్యేక శిక్షణ తరగతులు నిర్వహించి మారిన పాఠ్యాంశాల ఆధారంగా బోధన తీరు మెరుగపడేలా చర్యలు తీసుకుంటుంది. ఎన్నో ఏళ్లుగా వ్యాయామ ఉపాధ్యా యులకు ఎలాంటి శిక్షణ తరగతులు లేవు. మారుతున్న కాలానుగుణంగా విద్యార్థుల ఆరోగ్యం, ఇతర అంశాలపై దృష్టిసారించలేక పోతున్నారు. ఈ విషయాన్ని గుర్తించిన విద్యాశాఖ ఇటీవల వ్యాయామ ఉపాధ్యాయులకు నాలుగు రోజుల శిక్షణ తరగతులు నిర్వహించింది. యోగా, ఆరోగ్యం, కరాటే, మానసిక అంశాలపై తర్ఫీదునిచ్చారు. విద్యార్థులకు ఆత్మస్థైర్యం పాఠాలు బోధించేలా చర్యలు చేపట్టింది. ప్రభుత్వ పాఠశాలల్లో క్రీడా వసతులు కరవయ్యాయి. ప్రార్థన చేసేందుకు స్థలం కొరత పీడిస్తోంది. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ఈ పరిస్థితి నెలకొంది. ఏడాదిలో స్వాతంత్య, గణతంత్య వేడుకల సమయంలో తప్ప క్రీడా పోటీల ఊసేలేదు. ఆసక్తి ఉన్నా విద్యార్థుల్లో ప్రతిభ కనుమరుగవుతోంది. అప్పడప్పుడు మండల, జిల్లా స్థాయి పోటీలకు తప్ప రాష్ట్ర, దేశ స్థాయిలో గుర్తింపు కరవైంది. సగానికి పైగా పాఠశాలల్లో వ్యాయామ ఉపాధ్యాయ పోస్టులు ఖాళీలుగా దర్శనమిస్తున్నాయి. ఫలితంగా ప్రతిభావంతులైన విద్యార్థులు ప్రాధాన్యం లేక నిరాశకు గురవుతున్నారు. ఇన్నాళ్లుగా ఈ అంశాలకు దూరమైన పిల్లలకు సంపూర్ణత చేకూర్చేందుకు ప్రణాళికలు సిద్ధం చేశారు. మానసిక వికాసం, శరీర దారుఢ్యంతోపాటు మెదడు చురుకుదనంతో ఉండేలా సమగ్ర నిరంతర మూల్యాంకనం విధానంలో భాగంగా వ్యాయామ విద్యను తప్పనిసరిగా అమలు చేయాలని నిర్ణయించారు. యోగా, ఆత్మరక్షణ కోసం కరాటే, క్రీడలు, ఆర్యోగంతో సర్వతోముఖాభివృద్ధి సాధించేందుకు చర్యలు తీసుకున్నారు. ప్రభుత్వ పాఠశాలలు, కస్తూర్బా, ఆదర్శ పాఠశాలల్లో విధులు నిర్వహిస్తున్న వ్యాయమ ఉపాధ్యాయులకు గతంలో నాలుగు రోజుల శిక్షణ తరగతులు నిర్వహించారు. యోగాసనాలు, కరాటే, ఆటలు, ఆర్యోగం తదితర విషయలపై బోధన ఎలా చేయాలనే అంశాలపై అవగాహన కల్పించారు. విద్యార్థుల మేథస్సు ప్రశాంతత కోసం చర్యలు తీసుకున్నారు. విద్యార్థులు ఆరోగ్యంగా ఉంటేనే భవిష్యత్తు ను చక్కదిద్దుకుంటారు. ఆటలతోపాటు వ్యక్తిగత ఆరోగ్య పాఠాలు బోధించాలని వివరించారు. క్రీడల్లో ఉత్తేజపూరితంగా తర్ఫీదు ఇచ్చేలా శిక్షణ ఇచ్చారు. ప్రతి రోజు వ్యాయామ, ఆరోగ్య విద్యను అమలు చేసేందుకు ప్రణాళికలు చేస్తున్నారు. ప్రతి రోజు ఓ పీరియడ్ కేటాయించాలని నిర్ణయించారు.. 6 నుంచి 10వ తరగతి విద్యార్థులకు రోజువారీగా నిర్ణయించిన ప్రణాళికను అమలు చేసేందుకు చర్యలు చేపట్టారు. క్రీడా మైదానాలను సిద్ధం చేయాలని, బ్జడెట్‌లో నిధులు కేటాయించాలని నిర్ణయించారు. క్రీడలతో పాటు అథెటిక్స్ పోటీలు నిర్వహించనున్నారు. వీటిపై ఇతర పాఠ్యాంశాల మాదిరిగానే సమ్మెటీవ్-1,2 పరీక్షలు నిర్వహిస్తారు. ప్రతిభావంతులైన వారిని ప్రోత్సహిస్తూ జాతీయస్థాయిలో పాల్గొనేలా సిద్ధం చేస్తారు. ఇతర దేశాల్లో బాల్య దశలోనే ఆరోగ్యం, మానసిక ఉల్లాసాన్ని అందిస్తున్నారు. మన దగ్గర ఆటలాడుకోవాలనే ఆసక్తి ఉన్నా ఆట స్థలం కరవే.. ప్రతిభ ఉన్నా శిక్షకుడి సేవలు దూరమే...ఎలాంటి శిక్షణ లేకున్నా ఏకలవ్యులా పలు పోటీల్లో విద్యార్థులు సత్తాచాటుతున్నారు. సగానికిపైగా పాఠశాలల్లో వ్యాయామ ఉపాధ్యాయ పోస్టులు ఖాళీ.. మరికొన్నిటికి పోస్టుల మంజూరు లేదు.. విద్యార్థుల్లో మానసిక పరిపక్వత లోపిస్తోంది. ప్రభుత్వ పాఠశాలల్లో క్రీడా వసతులు ఆందోళన కల్గిస్తున్నాయి. క్రీడా మైదానాలు లేని చోట సమీపంలో అందుబాటులో ఉన్న స్థలాలను ఎంపిక చేసుకుని తీసుకోవాలి. సగానికిపైగా ఖాళీలు ఉండటంతో వీటిని భర్తీ చేయాలి. క్రీడాకారుల ప్రయోజనం కోసం ఆట వస్తువులు, ఇతర వసతులు కోసం నిధులను కేటాయించాలి. విద్యాక మిటీ సభ్యులను భాగస్వాములను చేసి ప్రజా విరాళాలతో ముందుకుసాగేలా ప్రతిపాదనలు తయారు చేసుకోవాలి. ఉన్నత పాఠశాలల్లో వ్యాయామ విద్య అమలు చేస్తున్నప్పటికీ ప్రాథమికస్థాయిలో లేకపోవడం అన్యాయమే. ప్రభుత్వ పాఠశాలల్లో వ్యాయామ విద్యను పకడ్బందీగా అమలు చేస్తుండగా ప్రైవేటు పాఠశాలల పరిస్థితి ఏంటనేది ప్రశ్నార్థకమే. పలు పాఠశాలలకు క్రీడా వసతులు లేవు. పాఠశాలల గుర్తింపునకు ముందు కనీస వసతులు ఉంటేనే అనుమతి పత్రం ఇవ్వాలి. నిబంధనలు పాటించకుండానే అనుమతులు ఇవ్వడంతో విద్యార్థులు ఆటలకు దూరమవుతున్నారు. ప్రైవేటు పాఠశాలల్లో ప్రార్థన చేసుకునేందుకూ స్థలం లేకపోవడం గమనార్హం. ప్రైవేటు పాఠశాలల్లో కూడా వ్యాయమ విద్య పక్కాగా అమలు చేస్తే క్రీడా వెలుగులు అందుతాయి.





# మిర్చితో నష్టం..


# పత్తితో కలసి వచ్చేనా?

## మరోమారు పత్తివైపు రైతుల మొగ్గు

**ఆదిలాబాద్, ప్రజానావ:** మిరప పంట సాగు చేసినా అందుకు తగ్గట్లు మార్కెట్ సౌకర్యం లేకపోవడం, రోజురోజుకు ధర తగ్గడం వల్ల మిరప పంట సాగు చేసిన రైతులకు శాపంగా మారింది. పత్తి పంటకు బదులు ప్రత్యామ్నాయ పంటలను సాగు చేయాలని ప్రభుత్వం సూచించిన మేరకు అన్నదాతలు పంట మార్పిడికి శ్రీకారం చుట్టారు. దీనికితోడు జిల్లాలో మిరప పంటకు అనువైన నేలలు ఉండటంతో ఎక్కువ మంది రైతులు పత్తికి బదులు మిరప వైపు మొగ్గుచూపారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా పత్తి, వరి పంటల తర్వాత మూడో పంటగా మిరప సాగు చేయడం విశేషం. అమ్మబోతే అడవి.. కొనబోతే కొరివి.. అన్న చందంగా మారింది మిర్చి రైతుల పరిస్థితి. ప్రభుత్వాల అసమర్థత కారణంగా ఆరుగాలం కష్టించి పండించిన పంటకు గిట్టుబాటు ధర లేక అల్లాడారు. కనీసం పండించిన పంటను అమ్ముదామంటే మార్కెట్లో కొనేవారు కరవయ్యారు. దిక్కుతోచక పంటను కొందరు స్వయాన తగులబెట్టి తమ కడుపు మంటను వెళ్లగక్కారు. మరికొందరు కూలీ కూడా వెళ్లదని పంటను చేలల్లోనే వదిలేసారు. చేసేది లేక నిస్సహాయంగా ఆగ్రహాన్ని, ఆవేదనను తమలోనే అణచివేసుకున్నారు. దీంతో ప్రస్తుతం మళ్లీ మిర్చివేయాలంటేనే భయపడుతున్నారు. దీంతో మరోమారుపత్తి వేసేందుకు రైతులు సమాయత్తం అయ్యారు. పంటను మార్కెట్‌కు తరలిస్తే ఖర్చులు కూడా వెళ్లక మిరప రైతు కుదేలు అయ్యారు. మొదట తీసిన పంటే పూర్తి స్థాయిలో అమ్మకపోగా.. కనీసం మరో రెండు దఫాలుగా తీయాల్సిన పంట చేలోనే ఉండిపోయింది. దిగుబడులు ఆశాజనకంగా ఉన్నా.. అందుకు తగ్గట్లు ధర లేకపోవడం మిరప రైతులను కుదేలు అయ్యేలా చేసింది. స్థానికంగా మిరప పంటను కొనుగోలు చేసేందుకు మార్కెట్ సౌకర్యం లేకపోవడంతో జిల్లా రైతులు పక్క రాష్ట్రంలోని నాగ్‌పూర్ మార్కెట్‌పై ఆధారపడ్డారు. గతేడాది పలికిన ధరే ఈసారి పలుకుతుందని.. కష్టాలు తీరుతాయని కౌలుకు తీసుకొని కొందరు పంట సాగు చేశారు.

# మిమిక్రీ కళకు ప్రాణం పోసిన వేణుమాధవ్

## ప్రపంచానికి ప్రతిభను చాటిన మహనీయుడు



**వరంగల్, ప్రజానావ:** మిమిక్రీ అనే కళను ప్రపంచానికి పరిచయం చేసి, దానిని ఐక్యరాజ్య సమితి వరకు తీసుకెళ్లిన ధీశాలి మన నేరెళ్ల వేణుమాధవ్ ధన్యజీవి. అంతటి మహానుభావుడు ఓ సామాన్యుడిలా మన కళ్లముందే నడయాడి మనలను వీడి వెళ్లారు. జూన్ 19న ఆయన వర్ధంతి. ఆయన ప్రేమించి, ప్రవచిం చిన మిమిక్రిని సజీవంగా మనకందించారు. మిమిక్రీ ఉన్నన్నాళ్లూ నేరెళ్ల వేణుమాధవ్ మనకు సాక్షాత్కరిస్తూనే ఉంటారు. వరంగల్ నుంచి ప్రారంభమైన నేరెళ్ల వేణుమాధవ్ మిమిక్రీ ప్రస్థానం ఐరాస వరకు వెళ్లిందంటే తెలుగువారిగా మనకన్న గర్వించేవారు ఉండరు. ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న కాలంలోనే అమెరికాలో ప్రదర్శనకు అవకాశం రావడంతో ఆయన పేరు దేశ వ్యాప్తంగా మార్మోగినప్పుడు తెలుగు వారి గుండెలు మరింత పులకించి ఉంటాయి. ఆనాటి ఘటనలు తలుచుకుంటే నేటికీ మనం పులకించకుండా ఉండలేం. ఓ కళను సృష్టించిన స్రష్ట ఆయన. దానిని శబ్దప్రక్రియగా ఓ సబ్జక్టుగా రూపొందించి భావి తరాలకు మార్గం చూపారు. అయినా పురాణాల్లోనే ఇలాంటి చాతుర్యం ఉందని, అదంత భగవత్ కృప అని చెప్పుకుని, తన గొప్పతనమేమీ లేదని చెప్పుకోవడం ఆయన ఉదాత్తకు తార్కాణం. తనకు అబ్బిన మిమిక్రీ కళను ప్రపంచ వ్యాప్తంగా సుమారు 30 దేశాల్లో ప్రదర్శనలుగా ఇవ్వడం ఒక ఎత్తయితే 1971లో ఐక్యరాజ్య సమితిలో ప్రపంచ ప్రముఖుల గొంతులను అనుకరించి ప్రపంచం దృష్టినీ ఆకర్షించడం మరొక ఎత్తు. తన గొంతులో వెయ్యి గొంతుకలను పలికించడం ద్వారా మిమిక్రీ కళను అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్లిన కళాకారుడు తెలుగువాడయినందుకు... భారతీయుడైనందుకు మనమంతా గర్వపడాలి. పదో ఏటలోనే మిమిక్రీ కళపై మక్కువ పెంచుకున్న నేరెళ్ల తన ఆశయం మేరకు మిమిక్రీపైనే దృష్టి సారించి దానిని జగద్విఖ్యాతం చేయకుండా ఉండివుంటే ఇవాళ మిమిక్రీ అన్నది ప్రపంచానికి తెలిసేది కాదు. ఆయన జీవితం ఓ పాఠం. ఆధునిక తరానికి ఓ సక్సెస్ స్టోరీ. పోతన పుట్టిన ఓరుగల్లులో పుట్టిన మట్టిబిడ్డగా వేణుమాధవ్ తన గళం బలంతో ప్రపంచాన్ని శాసించారు. తొలితరం నటుడైన చిత్తూరు నాగయ్య స్వరాన్ని అనుకరించడం ద్వారా తన కళా ప్రస్థానానికి బాటలు వేసుకున్నది మొదలు ఆయన గొంతుకలో ఎందరి గొంతుకలు ఇమిడిపోయాయో చెప్పలేం. మహామహులే ఆయన గొంతుకకు పాదా క్రాంతులయ్యారు. ఉపాధ్యాయ వృత్తి చేపట్టినా..తనకు గుర్తింపు తెచ్చిన మిమిక్రీని మాత్రం వదలకుండా పెనవేసుకుని పోయారు. అలా మొదలైన ప్రస్థానం పది వేల ప్రదర్శనల వరకు కొనసాగిందంటే ఆయన పట్టుదల ఎంతటిదో అర్థం చేసుకోవచ్చు. మిమిక్రీకి ఏమాత్రం గుర్తింపు లేని రోజుల్లోనే ఆ కళపై మక్కువ పెంచుకుని దానికి అర్థం పరమార్థం చెప్పి ప్రపంచానికి పరిచయం చేసిన వ్యక్తి మన వేణు మాధవ్ ధన్యజీవి. ఆయన ప్రతిభాపాటవాలను గుర్తించిన భారత ప్రభుత్వం 2001లో పద్మశ్రీ పురస్కారాన్ని అందజేసింది. కాకతీయ విశ్వవిద్యాలయం, జేఎన్‌టీయూ, ఆంధ్ర విశ్వవిద్యాలయం ఆయనకు డాక్టరేట్లు ఇచ్చి సత్కరించాయి. వివిధ రాష్టాల్లో ఆయన లెక్కలేనన్ని పురస్కారాలు, సత్కారాలు అందుకున్నారు. తిరుపతిలో అభిమానుల నుంచి గజారోహణ సత్కారం అందుకున్నారు.



# అదరగొట్టిన రోహిత్ సేన

- నిప్పులు చెరిగిన బుమ్రా
- భారత బౌలర్లకు తలొగ్గిన పసికూన
- సూపర్-8లో టీమిండియాకు తొలి విజయం

**బార్బడోస్:** టీ20 ప్రపంచకప్ 2024లో టీమిండియా జైత్ర యాత్ర కొనసాగుతోంది. గ్రూప్-1లో భాగంగా అఫ్గానిస్థాన్‌తో గురువారం జరిగిన సూపర్-8 మ్యాచ్‌లో సమష్టిగా రాణించిన టీమిండియా.. 47 పరుగుల భారీ తేడాతో విజయం సాధించింది. బ్యాటింగ్‌లో సూరీడు చెలరేగితే.. బౌలింగ్‌లో బుమ్రా(3/7) నిప్పులు చెరిగాడు. ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన టీమిండియా నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్లకు 181 పరుగులు చేసింది. సూర్యకుమార్ యాదవ్(28 బంతుల్లో 5 ఫోర్లు, 3 సిక్సలతో 53) హాఫ్ సెంచరీతో రాణించగా.. హార్దిక్ పాండ్యా(24 బంతుల్లో 3 ఫోర్లు, 2 సిక్సలతో 32) కీలక ఇన్నింగ్స్ ఆడాడు. అఫ్గాన్ బౌలర్లలో ఫజలక్ ఫరూఖీ(3/33), రషీద్ ఖాన్(3/26) మూడేసి వికెట్లు తీయగా.. నవీన్ ఉల్ హక్‌కు ఓ వికెట్ దక్కింది. అనంతరం లక్ష్య ఛేదనకు దిగిన అఫ్గానిస్థాన్ నిర్ణీత 20 ఓవర్లలో 134 పరుగులకు కుప్పకూలింది. అజ్మతుల్లా ఒమర్జాయ్(20 బంతుల్లో 2 ఫోర్లు, సిక్స్‌తో 26), నజిబుల్లా జద్రాన్(19) టాప్ స్కోరర్లుగా నిలిచారు. భారత బౌలర్లలో జస్‌ప్రీత్ బుమ్రా(3/7), అర్ష్‌దీప్ సింగ్(3/36) మూడేసి వికెట్లు తీయగా.. కుల్దీప్ యాదవ్ రెండేసి వికెట్లు పడగొట్టాడు. అక్షర్ పటేల్, రవీంద్ర జడేజా తలో వికెట్ తీసారు.

## ఆదిలోనే షాక్..

182 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన అఫ్గానిస్థాన్‌కు ఆదిలోనే గట్టి షాక్ తగిలింది. జస్‌ప్రీత్ బుమ్రా వేసిన రెండో ఓవర్‌లో అఫ్గాన్ ఓపెనర్ రెహ్మానుల్లా గుర్బాజ్(11) కీపర్ క్యాచ్‌గా వెనుదిరిగాడు. ఆ వెంటనే ఇబ్రహీమ్ జద్రాన్(8)ను అక్షర్ పటేల్ ఔట్ చేయగా.. హజ్రతుల్లా





జజై(2)ను బుమ్రా పెవిలియన్ చేర్చాడు. దాంతో అఫ్గాన్ 23 పరుగులకే మూడు వికెట్లు కోల్పోయింది. ఈ పరిస్థితుల్లో గుల్బాదిన్ నైబ్, అజ్మతుల్లా ఒమర్జాయ్ ఆచితూచి ఆడారు. దాంతో పవర్ ప్లేలో అఫ్గాన్ 3 వికెట్లకు 35 పరుగులు చేసింది. అనంతరం మరింత నిలకడగా బ్యాటింగ్ చేసిన ఈ జోడీ 44 పరుగుల భాగస్వామ్యంతో క్రీజులో పాతుకుపోయే ప్రయత్నం చేసింది. కానీ కుల్దీప్ యాదవ్ గుల్బాదిన్ నైబ్‌ను కీపర్ క్యాచ్‌గా పెవిలియన్ చేర్చి దెబ్బతీసాడు.

## అదరగొట్టిన అర్ష్‌దీప్ సింగ్..

ఆ వెంటనే అజ్మతుల్లా ఒమ్జాయ్(20)ను జడేజా ఔట్ చేయగా.. నజిబుల్లా జద్రాన్(19)ను బుమ్రా పెవిలియన్ చేర్చాడు. ఓ సిక్సర్‌తో దూకుడు కనబర్చిన మహమ్మద్ నబీ(14)ని కుల్దీప్ యాదవ్ క్యాచ్ ఔట్ చేశాడు. అర్ష్‌దీప్ సింగ్ బౌలింగ్‌లో రషీద్ ఖాన్(2), నవీన్ ఉల్ హక్(0) వరుస బంతుల్లో ఔటయ్యారు. ఆఖరి బంతికి నూర్ అహ్మద్(12) ఔటవ్వడంతో భారత్ విజయం లాంఛనమైంది.

# కనిపించని జోష్

## మెగా టోర్నీకి ఆదరణ కరవు

**స్పోర్ట్స్ డెస్క్ ప్రజానావ:** వెస్టిండీస్, అమెరికా లు సంయుక్తంగా ఆతిథ్యం ఇస్తున్న టీ20 ప్రపంచకప్ టోర్నమెంట్ అభిమానులను అలరించడంలో విఫలమైందనే చెప్పాలి. ఇటీవల భారత్ వేదికగా జరిగిన ఇండియ న్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) టీ20 టోర్న మెంట్ క్రికెట్ ప్రేమీకులను కనువిందు చేసిన సంగతి తెలిసిందే. ఆ వెంటనే టీ20 ప్రపంచకప్ ప్రారంభమైంది. అయితే ఈ మెగా టోర్నీ మాత్రం అభిమానులను ఏమా త్రం ఆకట్టు కోవడం లేదు. వెస్టిండీస్, అమెరికాలో వరల్డ్‌కప్ జరుగుతుండడం, ఇది ఉపఖండంతో పాటు ఆస్ట్రేలియా, ఇంగ్లండ్, సౌతాఫ్రికా తదితర దేశాల కాల మానానికి




అనుకూలంగా లేక పోవడంతో ప్రపంచకప్ మ్యాచ్‌లను చూసేందుకు అభి మానులు ఏమాత్రం ఆసక్తి చూపడం లేదు. ఒక్క భారత్‌పాకిస్థాన్ జట్ల మధ్య జరిగిన మ్యాచ్‌కు మాత్రమే అభిమానుల నుంచి మంచి స్పందన లభించింది. మిగిలిన మ్యా చ్‌లను ఎవరూ పెద్దగా పట్టించుకోవడం లేదు. అమెరికాలోని న్యూయార్క్, ఫ్లోరిడా నగరాల్లో కూడా వరల్డ్‌కప్ మ్యాచ్‌లు జరిగి నా ఫలితం లేకుండా పోయింది. భారత్, ఆస్ట్రేలియా, సౌతాఫ్రికా, ఇంగ్లండ్ తదితర దేశాల్లో మెగా టోర్నమెంట్ జరిగితే అభిమా నుల బ్రహ్మరథం పట్టడం అనవాయితీగా వస్తోంది. కానీ విండీస్‌లో జరుగుతున్న టీ20 ప్రపంచకప్‌కు మాత్రం ఆదరణ కరు వైంది. మ్యాచ్‌లను చూసేందుకు అభిమాను లు ఏమాత్రం ఆసక్తి చూపించడం లేదు. ఇక చాలా మ్యాచుల్లో తక్కువ స్కోర్లే నమోద వుతున్నాయి. ప్రతి జట్టులోనూ స్టార్ ఆట గాళ్లు ఉన్నా అభిమానులను అలరించ డంలో విఫలమవుతున్నారు. భారత్, ఆస్ట్రేలి యా, విండీస్, ఇంగ్లండ్ తదితర జట్లు ఆడే మ్యాచ్‌లకు మాత్రమే కాస్త స్పందన లభి స్తోంది. మిగతా జట్ల మ్యాచ్‌లనూ ఎవరూ పట్టించుకోవడం లేదు. గతంలోనూ వెస్టిం డీస్ వేదికగా జరిగిన ప్రపంచకప్ టోర్న మెంట్‌కు ఇలాంటి అనుభవమే ఎదురైంది. ఈసారి కూడా వరల్డ్‌కప్‌కు ఏమాత్రం ఆద రణ లభించడం లేదు. క్రికెట్‌ను జనరంజక ఆటగా తీర్చిదిద్దాలని భావిస్తున్న అంతర్జా తీయ క్రికెట్ మండలి (ఐసీసీ)కి ఈ పరి ణామం మింగుడు పడడం లేదు. బిగ్‌బాష్, ఐపిఎల్, బంగ్లా ప్రీమియర్ లీగ్, సౌతా ఫ్రికా, పాకిస్థాన్ లీగ్ క్రికెట్‌కు లభించినా ఆదరణ కూడా వరల్డ్‌కప్ టోర్నీకి దక్కక పోవడం నిజంగా ఆందోళన కలిగించే అంశమే.

# చెలరేగిన సాల్ట్, బెయిర్‌స్టో

## వెస్టిండీస్‌పై ఇంగ్లండ్ ఘన విజయం



**సెయింట్ లూసియా :** టీ20 ప్రపంచకప్‌లో భాగంగా ఆతిథ్య వెస్టిండీస్‌తో జరిగిన సూపర్8 మ్యాచ్‌లో ఇంగ్లండ్ 8 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. గ్రూప్2లో భాగంగా ఈ మ్యాచ్ జరిగింది. తొలుత బ్యాటింగ్ చేసిన వెస్టిండీస్ 20 ఓవర్లలో 4 వికెట్ల నష్టానికి 180 పరుగుల భారీ స్కోరును సాధించింది. తర్వాత బరిలోకి దిగిన ఇంగ్లండ్ 17.3 ఓవర్లలోనే కేవలం రెండు వికెట్లు మాత్రమే కోల్పోయి విజయాన్ని అందుకుంది. క్లిష్టమైన లక్ష్యంతో బ్యాటింగ్ చేపట్టిన ఇంగ్లండ్‌కు ఓపెనర్లు జోస్ బట్లర్, ఫిలిప్ సాల్ట్ శుభారంభం అందించారు. కెప్టెన్ బట్లర్ సమన్వయంతో బ్యాటింగ్ చేయగా సాల్ట్ దూకుడును ప్రద ర్శించాడు. సాల్ట్ అసాధారణ బ్యాటింగ్‌తో ప్రత్యర్థి టీమ్ బౌలర్లను హడలెత్తించాడు. మరోవైపు బట్లర్ రెండు ఫోర్లతో 25 పరుగులు చేసి పెవిలియన్ చేరాడు. ఈ క్రమంలో తొలి వికెట్‌కు 67 పరుగుల భాగస్వామ్యంలో పాలుపంచు కున్నాడు. తర్వాత వచ్చిన మోయిన్ అలీ ఎక్కువ సేపు క్రీజులో నిలువలేక పోయాడు. రెండు ఫోర్లతో 13 పరుగులు మాత్రమే చేసి ఔటయ్యాడు. కానీ జానీ బెయిర్‌స్టోతో కలిసి సాల్ట్ మరో వికెట్ కోల్పోకుండానే ఇంగ్లండ్‌కు విజయం సాధించి పెట్టాడు. విధ్వంసక బ్యాటింగ్‌తో అలరించిన సాల్ట్, బెయిర్‌స్టో స్కోరును పరిగెత్తించారు. ఈ జోడీని విడగొట్టేందుకు ఆతిథ్య జట్టు బౌ లర్లు చేసిన ప్రయత్నాలు ఫలించలేదు. చెలరేగి ఆడిన సాల్ట్ 47 బంతుల్లోనే ఐదు భారీ సిక్సర్లు, ఏడు ఫోర్లతో 87 పరుగులు చేసి అజేయంగా నిలిచాడు. దూకుడును ప్రదర్శించిన బెయిర్‌స్టో 26 బంతుల్లోనే ఐదు ఫోర్లు, రెండు సిక్సర్లతో 48 పరుగులు చేసి నాటౌట్‌గా ఉన్నాడు. దీంతో ఇంగ్లండ్ 15 బంతులు మిగిలివుండగానే జయకేతనం ఎగుర వేసింది. అంతకుముందు తొలుత బ్యాటింగ్ చేసిన వెస్టిండీస్ మెరుగైన స్కోరును నమోదు చేసింది. ఓపెనర్లు బ్రాండన్ కింగ్, జాన్సన్ చార్లెస్‌లు మెరుగైన ఆరంభాన్ని అందించారు. కింగ్ దూకుడుగా ఆడాడు. 13 బంతుల్లో 3 ఫోర్లు, ఒక సిక్సర్‌తో 23 పరుగులు చేసి రిటైర్డ్‌హర్ట్‌గా వెనుదిరిగాడు. మరోవైపు చార్లెస్ సమన్వయంతో బ్యాటింగ్ చేశాడు. ఇంగ్లండ్ బౌలర్లను సమర్థంగా ఎదుర్కొన్న చార్లెస్ 4 ఫోర్లు, ఒక సిక్సర్‌తో 38 పరుగులు సాధించాడు. వికెట్ కీపర్ నికోలస్ పూరన్ కూడా కీలక ఇన్నింగ్స్‌తో అలరించాడు. ప్రత్యర్థి బౌలర్లను దీటుగా ఎదుర్కొన్న పూరన్ 4 బౌండరీలు, ఒక సిక్సర్‌తో 36 పరుగులు చేశాడు. మరోవైపు కెప్టెన్ రొమన్ పొవెల్ చెలరేగి ఆడాడు. వరుస సిక్సర్లతో ఆకట్టుకున్నాడు. కెప్టెన్సీ ఇన్నింగ్స్ ఆడిన పొవెల్ 17 బంతుల్లోనే ఐదు సిక్సలతో 36 పరుగులు సాధించాడు. చివర్లో రూథర్‌ఫర్డ్ రెండు సిక్సలు, ఒక ఫోర్‌తో అజేయంగా 28 పరుగులు చేశాడు. దీంతో విండీస్ ప్రత్యర్థి టీమ్ ముందు క్లిష్టమైన లక్ష్యాన్ని ఉంచింది.

# కివీస్, ఇంగ్లండ్‌లతో సిరీస్‌లు

## టీమిండియా షెడ్యూల్ ఖరారు

**ముంబై:** సొంత గడ్డపై టీమిండియా ఆడే సిరీస్‌ల షెడ్యూల్‌ను భారత క్రికెట్ బోర్డు ఖరారు చేసింది. 2024-25 మధ్య భారత క్రికెట్ జట్టు స్వదేశంలో ఆడే సిరీస్‌ల వివరాలను బీసీసీఐ వెల్లడించింది. బంగ్లాదేశ్, న్యూజిలాండ్, ఇంగ్లండ్‌లతో సొంత గడ్డపై భారత్ సిరీస్‌లు ఆడనుంది. సెప్టెంబర్‌లో బంగ్లాదేశ్ టీమ్ భారత్‌లో పర్యటించనుంది. బంగ్లాదేశ్ ఈ క్రమంలో రెండు టెస్టుల్లో భారత్‌తో తలపడుతుది. తొలి టెస్టు సెప్టెంబర్ 19 నుంచి చెన్నైలో, రెండో టెస్టు 27 నుంచి కాన్పూర్‌లో జరుగుతుంది. అంతేగాక సిరీస్‌లో బంగ్లా మూడు టీ20 మ్యాచ్‌లు కూడా ఆడుతుంది. అక్టోబర్‌లో న్యూజిలాండ్ టీమ్ భారత పర్యటనకు రానుంది. ఈ క్రమంలో కివీస్ మూడు టెస్టు మ్యాచ్‌లు ఆడుతుంది. తొలి టెస్టు అక్టోబర్ 16 నుంచి బెంగళూరులో, రెండో టెస్టు అక్టోబర్ 24 నుంచి పుణెలో, మూడో చివరి టెస్టు నవంబర్ ఒకటి నుంచి ముంబైలో జరుగుతుంది. ఆ తర్వాత 2025 జనవరిలో ఇంగ్లండ్ టీమ్ భారత్‌కు రానుంది. ఈ క్రమంలో ఇంగ్లండ్ ఐదు టీ20లు, మరో మూడు వన్డేలు ఆడనుంది. చెన్నైలో జనవరి 22న జరిగే తొలి టీ20తో సిరీస్‌కు తెరలేవనుంది. కాగా బంగ్లాదేశ్‌తో అక్టోబర్ 12న జరిగే మూడో టీ20 మ్యాచ్‌కు హైదరాబాద్‌లోని ఉప్పల్ రాజీవ్ గాంధీ అంతర్జాతీయ క్రికెట్ స్టేడియం ఆతిథ్యం ఇవ్వనుంది.

# బుమ్రాకు వీరాభిమానిని : వెస్టిండీస్ దిగ్గజ బౌలర్

**బార్బడోస్:** వెస్టిండీస్ దిగ్గజ బౌలర్ కర్ట్ లీ ఆంబ్రోస్ ఈ తరం క్రికెటర్లకు గుర్తుండకపోవచ్చు. ఒకప్పుడు అజేయ జట్టుగా విండీస్ ఆధిపత్యం చెలాయించిన రోజుల్లో ఆ జట్టుకు ఆంబ్రోస్ కీలక బౌలర్‌గా నిలిచాడు. ఆ లెజెండరీ బౌలర్‌కు ఇండియాన్ బౌ లర్ బుమ్రా అంటే చాలా ఇష్టం. బ్రుమాకు తాను వీరాభిమానిని అని ఆంబ్రోస్ తెలిపాడు. ఓ వార్తా సంస్థకు ఇచ్చిన టెలిఫోన్ ఇంటర్వ్యూలో ఆంబ్రోస్ తన అభిప్రాయాలను వ్యక్తం చేశారు. బుమ్రా తన బౌలింగ్ యాక్షన్‌ను మార్చుకోవాల్సిన అవసరం లేదని, ఒకవేళ గాయం అయితే తప్ప ఎటువంటి మార్పు అవసరం లేదన్నాడు. బుమ్రా గురించి మీకో విషయం చెబుతానని, అతనికి నేను ఓ అభిమానిని అని, అతన్ని తొలిసారి చూసిన క్షణం నుంచి ఫ్యాన్‌గా మారిపోయానని, యాక్షన్ భిన్నంగా ఉ న్నా.. చాలా ప్రభావంతమైన బౌలింగ్ చేస్తుంటాడని, అతనిలో ఆ ట్యాలెంట్ నచ్చిందని ఆంబ్రోస్ పేర్కొన్నాడు. సంప్రదాయ ఫాస్ట్ బౌ లర్లకు భిన్నంగా బుమ్రా ఉంటాడని, ఇండియాకు అతను ఎంతో చేశాడని, అన్ని



ఫార్మాట్లలో ఇప్పటికీ అతను మెరుగ్గా రాణిస్తున్నాడని, ఆంటిగ్వాకు వచ్చిన సమయంలో అతన్ని పలుమార్లు కలిసినట్లు ఆంబ్రోస్ తెలిపాడు. బుమ్రా బౌలింగ్‌ను తాను ఎప్పుడూ ఎంజాయ్ చేసినట్లు ఆంబ్రోస్ చెప్పాడు.

Printed, Published and Owned by Adula Thirupathi, Printed at Ramani Web Offset Printers, H.No 8-82/11/1, Auto Nagar, Bommakal Road, Village, mdl & Dist : Karimnagar 505001,Telangana State, Published from 2-5-23, Mudhiraj street, Vemulawada Town, mandal, Siricilla Dist, (Karimnagar Dist) 505302,Telangana State. **Editor: Adula Thirupathi.** Email: prajanaava@gmail.com. Phone No: 99484 33277. TELTEL02116